


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

గురువారం | 25 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 91

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ పౌర్ణమి రా.10.34, పునర్వసు ఉ.8.08 వరకు వర్జ్యం సా.4.44 నుండి 6.26 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.03 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## కాంగ్రెస్ మా కుటుంబాన్ని
# విడదీసే ప్రయత్నం

- నా సోదరిని ఏపీ అధ్యక్షురాలిగా చేసి నాపై ప్రయోగిస్తోంది
- కాంగ్రెస్ గతం నుంచి పాఠాలు నేర్చుకోలేదు
- ఆ పార్టీకి మరోసారి దేవుడు గుణపాఠం చెబుతాడు
- సీఎం పదవి నుంచి దిగిపోయినా బాధపడను
- ఏపీ సీఎం వైఎస్ జగన్




2లో

ఏపీలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. బుధవారం తిరుపతిలో ఇండియాటుడే విద్యా సదస్సుకు సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధికోసమే రాష్ట్రాన్ని విడదీసింది. గతంలో మా బాబాయిని మంత్రిని చేసి మాపై ప్రయోగించింది. ఇప్పుడు మళ్లీ మా కుటుంబాన్ని విడదీసే ప్రయత్నం చేస్తోంది. నా సోదరిని ఏపీ అధ్యక్షురాలిగా చేసి నాపై ప్రయోగిస్తోంది. విభజించి పాలించడమే ఆ పార్టీ నిత్య విధానం.


## తెలంగాణలో నేవీ
# రాడార్ స్టేషన్



3లో

- తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకున్న నావికాదళం
- వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్
- సీఎం రేవంత్ రెడ్డితో తూర్పు నావికా దళ అధికారుల భేటీ
- దామగూడెం ఫారెస్ట్‌లో 1174 హెక్టార్ల భూముల బదిలీ
- దేశంలోనే రెండో రాడార్ స్టేషన్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5లో

- 71 వేలను దాటిన సెన్సెక్స్
- నిన్నటి భారీ పతనం నుంచి కోలుకున్న స్టాక్ మార్కెట్లు
- 690 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 215 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

## కుప్పకూలిన రష్యా సైనిక విమానం



6లో

- ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు సహా 74 మంది మృతి
- యుద్ధ ఖైదీలతో వెళ్తుండగా దుర్ఘటన
- సరిహద్దు సమీపంలోని బెల్గోరాడ్‌లో కూలిన విమానం

## కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ రిజర్వ్



7లో

- బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ తొలుత ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించిన కోడి కత్తి శీను
- ఎన్ఐఏ కోర్టు నిరాకరించడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఇక యుద్ధమే



6లో

- బీసీ బిల్లుకై బీసీలంతా ఏకం కావాలని పిలుపు
- అగ్రకుల వ్యవస్థపై తిరుగుబాటు చేయాలి
- దేశంలో కనిపించని దోపిడీ జరుగుతోంది
- బీసీ యువజన సంఘం సమావేశంలో ఆర్ కృష్ణయ్య, వీహెచ్

# ఒంటరిపోరే



- కాంగ్రెస్‌కు షాకిచ్చిన దీదీ
- పశ్చిమ బెంగాల్‌లో సర్దుబాట్లు ఉండవన్న సిఎం మమత
- కేవలం రెండింటిని మాత్రమే కాంగ్రెస్‌కు ఇస్తామని ప్రకటన
- ససేమిరా అంటూ 12 స్థానాలివ్వాలని హస్తం పార్టీ పట్టు

వివరాలు-6లో

## రాహుల్ భద్రతపై
# భయాందోళనలు

- అసోం పర్యటనలో భారత్ జోడో న్యాయ్ యాత్ర
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పర్యటనలో భద్రతా లోపాలు
- యాత్రను అడ్డుకునే ప్రయత్నంలో బిజేపి శ్రేణులు
- కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాకు ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే లేఖ

భారత్ జోడో న్యాయ్ యాత్ర' అసోం పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కి ఎదరవుతున్న భద్రతా లోపాలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చొరవ తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ను ఖర్గే కోరారు.



6లో

## అంతా ఇంతే!




అయితే మీరు భారత రత్న తీసేసుకోండి సార్

## రుణమాఫీకి
# బడ్జెట్‌లో నిధులు

- ప్రత్యేకంగా రుణ సేకరణకు యోచన
- ప్రత్యేకంగా ఏర్పాటు కానున్న కార్పొరేషన్
- 40 వేల కోట్ల రూపాయల సమీకరణకు కసరత్తు
- గత బడ్జెట్‌లో లేని కేటాయింపులు
- పకడ్బందీగా అమలుకు సీఎం రేవంత్ సర్కారు శ్రీకారం



3లో

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు భారీ హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో వాటిని అమలు చేసే దిశగా పెద్ద ఎత్తున ప్రభుత్వం తరఫున కసరత్తు జరుగుతున్నది.

# రాజకీయ యుద్ధం

- ప్లీజ్ మీరు చెప్పినా సరే...నన్ను చెప్పమన్నా సరే
- వైవీ సుబ్బారెడ్డికి వైఎస్ షర్మిల సవాల్
- షర్మిల నుంచి వైఎస్‌ను దూరం చేయగలరా ?
- షర్మిలను ప్రమోట్ చేస్తున్న వైసీపీ



2లో

వైఎస్ షర్మిల వైఎస్సార్ కుమార్తె. తండ్రి వారసత్వం కోసం ఆమె కూడా చూస్తున్నారు. అందుకే ఆమె తెలంగాణాలో రాజకీయ పార్టీని పెట్టారు. అయితే ఆ పార్టీని ఆమె నడపలేక పోయారు. కనీసం ఎన్నికల్లో తాను అయినా పోటీ చేయలేదు.ఆ పార్టీని చాప చుట్టేసి కాంగ్రెస్‌లో విలీనం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి
# కిషన్ రెడ్డి లేఖ

- భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణకు సంబంధించి లేఖ
- భారత్ మాల కింద నిర్మించే రోడ్ల కోసం భూసేకరణ త్వరితగతిన చేపట్టాలని పేర్కొన్న కిషన్ రెడ్డి
- ఆర్ఆర్ఆర్ కోసం ఎన్‌హెచ్ఏఐకి 50 శాతం నిధులు జమ చేయాలన్న కిషన్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది.



6లో

# మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదిస్తారా : గంటా ఆగ్రహం



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ ఎమ్మెల్యే (మాజీ) గంటా శ్రీనివాసరావు రాజీనామాను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని శ్రీనివాసరావు ఆమోదించడం రాజకీయంగా చర్చనీయాంశమయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గతంలో ఆయన రాజీనామా చేశారు. అయితే, ఇంతకాలం ఆయన రాజీనామాను పెండింగ్ లో ఉంచిన స్పీకర్ దాదావు మూడేళ్ల తర్వాత ఆమోదించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ మూడేళ్ల క్రితం రాజీనామా చేస్తే ఇప్పుడు ఆమోదిస్తారా? అని స్పీకర్ పై విమర్శలు గుప్పించారు. అప్పట్లో తాను స్పీకర్ ను వ్యక్తిగతంగా కలిసి రాజీనామాను ఆమోదించాలని కోరినప్పటికీ పెండింగ్ లో పెట్టారని, ఇప్పుడు ఎన్నికలకు మూడు నెలల సమయం ఉన్న తరుణంలో రాజీనామాను ఆమోదించారని మండిపడ్డారు. ఎన్నికల ముందు రాజీనామాను ఆమోదించడం సరికాదని అన్నారు. రాజీనామాను ఆమోదించే ముందు కనీసం తన అభిప్రాయాన్ని తీసుకోవాలనే నియమాన్ని కూడా పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల గురించి జగన్ ఎంత భయపడుతున్నారో తన రాజీనామా ఆమోదంతో అర్థమవుతోందని గంటా ఎద్దేవా చేశారు. రాజ్యసభ సీట్ల భయం జగన్ లో కనిపిస్తోందని, వైసీపీ అభ్యర్థులకు వ్యతిరేకంగా 50 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఓటు వేస్తారనే భయంలో జగన్ ఉన్నారని చెప్పారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన రాజీనామాకు తాను కట్టుబడి ఉన్నానని గంటా అన్నారు. రాజకీయ లబ్ధి కోసం తన రాజీనామాను జగన్ ఆమోదింపజేశారని, ఈ చర్యతో స్టీల్ ప్లాంట్ ఆత్మగౌరవాన్ని ఆయన తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు.

## కాంగ్రెస్ మా కుటుంబాన్ని

# విడదీసే ప్రయత్నం



తిరుపతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. బుధవారం తిరుపతిలో ఇండియాటుడే విద్యా సదస్సుకు సీఎం జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధికోసమే రాష్ట్రాన్ని విడదీసింది. గతంలో మా బాబాయిని మంత్రిని చేసి మాపై ప్రయోగించింది. ఇప్పుడు మళ్లీ మా కుటుంబాన్ని విడదీసే ప్రయత్నం చేస్తోంది. నా సోదరిని ఏపీ అధ్యక్షురాలిగా చేసి నాపై ప్రయోగిస్తోంది. విభజించి పాలించడమే ఆ పార్టీ నిత్య విధానం. కాంగ్రెస్ గతం నుంచి పాఠాలు నేర్చుకోలేదు. ఆ పార్టీకి మరోసారి దేవుడు గుణపాఠం చెబుతాడు. ఇప్పటికిప్పుడు సీఎం పదవి నుంచి దిగిపోయినా బాధపడను. వైసీపీ మేనిఫెస్టోలోని 99శాతం హామీలు నెరవేర్చాం. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా మా పార్టీయే గెలుస్తుంది. ఏపీ రాజకీయాల్లో జాతీయ పార్టీలకు పెద్దగా స్థానం లేదు. సర్వేల ఆధారంగానే వైసీపీ లో టికెట్ల కేటాయింపు అని జగన్ వివరించారు.

# రాజకీయ యుద్ధం!



- ప్లేస్ మీరు చెప్పినా సరే...నన్ను చెప్పమన్నా సరే
- వైవీ సుబ్బారెడ్డికి వైఎస్ షర్మిల సవాల్
- షర్మిల నుంచి వైఎస్‌ను దూరం చేయగలరా ?
- షర్మిలను ప్రమోట్ చేస్తున్న వైసీపీ

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్ షర్మిల వైఎస్సార్ కుమార్తె. తండ్రి వారసత్వం కోసం ఆమె కూడా చూస్తున్నారు. అందుకే ఆమె తెలంగాణాలో రాజకీయ పార్టీని పెట్టారు. అయితే ఆ పార్టీని ఆమె నడపలేక పోయారు. కనీసం ఎన్నికల్లో తాను అయినా పోటీ చేయలేదు. ఆ పార్టీని చాప చుట్టేసి కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఇవుడు ఏపీలో ఆమె కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేతగా షర్మిల గత మూడు రోజులుగా హల్ చల్ చేస్తున్నారు. ఆమె పీసీసీ చీఫ్ అయినప్పటినుంచి మీడియా హైప్ బాగానే ఉంటోంది. ఆమె వైసీపీ మీద విమర్శలు చేస్తున్నారు. దానికి ప్రతి విమర్శలు కూడా వైసీపీ నుంచి వెళ్తున్నాయి. ఆమె బీజేపీ మీద ఘాటు విమర్శలు చేసినా ఆ పార్టీ అయితే రియాక్ట్ కావడం లేదు. అధికార వైసీపీ మాత్రం ఆమె మాటలకు బాగానే రియాక్ట్ అవుతోంది. దాంతో గత మూడు రోజులుగా షర్మిల వైసీపీల మధ్యనే మాటల యుద్ధం సాగుతోంది. షర్మిల మాటలకు సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మంత్రులతో పాటు ఆఖరుకు ఉరవకొండలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. అయితే ఆయన ఇండైరెక్ట్ గా ఎక్కడా పేరు పెట్టకుండా విమర్శించారు. కానీ షర్మిల విషయంలో వైసీపీ అతిగా రియాక్ట్ ఎందుకు అవుతోంది అన్నదే ప్రశ్నగా ఉంది. నిజానికి చూస్తే ఏపీలో కాంగ్రెస్ ఏమీ బలంగా అయితే లేదు. షర్మిల వచ్చినంత మాత్రాన ఆ పార్టీ ఓవర్ నైట్ ఎదుగుతుందన్న ఆలోచనలూ లేవు. కానీ షర్మిలను ఒకటి అని నాలుగు అనిపించుకోవడం ద్వారా ఏపీ పాలిటిక్స్ లో ఆమె గ్రాఫ్ పెంచే వ్యూహం ఏదైనా వైసీపీ అనుసరిస్తోందా అన్నదే చర్చగా ఉంది.

వైసీపి ప్రభుత్వం మీద రాజకీయ యుద్ధం : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల ఇలా బాధ్యతలు చేపడుతూనే అలా అన్న, సీఎం జగన్మోహన్ రెడ్డి మీద, వైసీపి ప్రభుత్వం మీద రాజకీయ యుద్ధం ప్రకటించేశారు. సూటిగా సుత్తి లేకుండా అంశాల వారీగా సహేతుక విమర్శలు సంధించేస్తున్నారు. ఒక్క క్షణం ఆలస్యం లేకుండా జిల్లాల యాత్రకు ఉపక్రమించారు. ఆ సందర్భ ంగా ఆమె ప్రజలతో మమేకమౌతున్నారు. అధికార పార్టీ పని తీరుపై ప్రశ్నలు వేసి జనం నుంచి సమాధానాలు రాబడుతున్నారు. ఆ సందర్భంగా ప్రజల సమాధానాలు ఆధారంగా మళ్లీ ఏపీ సర్కార్ పై విమర్శలు కురిపిస్తు న్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ఆమె పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రయాణికులను ఏపీలో జగన్ పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ కష్టాలను వివరిస్తే ఆ విషయాన్నే ప్రస్తావిస్తూ మీడియాతో మాట్లాడుతూ తనను తన భాష, జగన్ ను జగన్ రెడ్డిగారూ అని సంబోధించడం నచ్చలేదన్న వైవీ సుబ్బారెడ్డికి నేరుగా సవాల్ విసిరారు. తాను ఇక నుంచి జగన్ రెడ్డిగారూ అని కాకుండా అన్నగారూ అని సంబోధిస్తాననీ, కానీ వైవీ సుబ్బారెడ్డి ఏపీ చాలా అభివృాఎద్ధి చెందిందని కావాలంటే చూపిస్తానన్నారు. ఆయన ఆ మాట నిలబెట్టుకోవా లన్నారు. అయితే రాష్ట్రంలో అభివృాఎద్ధి తనకు కనిపిం చడం లేదనీ, రాజధాని ఎక్కడుంది?మెట్రో రైలు ఎక్కడుంది? పోలవరం పూర్తయ్యిందా? ఇత్యాది విషయాలన్నీ తెలుసుకోవాలని తాను మాత్రమే కాదు, ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిథులూ కూడా తహతహలా డుతున్నారన్నారు. కనుక వైవీ సుబ్బారెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నాననీ, ఆయన ఎక్కడకి రమ్మంటే అక్కడికి వస్తాననీ చెప్పారు. అక్కడితో ఆగకుండా ప్లేస్ మీరు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే, టైమ్ మీరు చెప్పినా సరే నన్ను చెప్పమన్నా సరే అంటూ బాలయ్య డైలాగ్ ను ఇమిటేట్ చేస్తూ సవాల్ విసిరారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని

# ఓదార్చిన నారా భువనేశ్వరి



జగ్గంపేట, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాల్ని ఆమె పరామర్శిస్తున్నారు. జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో తెదేపా కార్యకర్త పడాల వీరబాబు కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థికసాయం కింద రూ.3లక్షల చెక్కును అందజేశారు. బుధవారం తుని, కాకినాడ నియోజకవర్గాల్లోనూ ఆమె పర్యటించారు.

## మరో యువనేతకు

# నర్సరావుపేట సీటు కన్‌ఫామ్?



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృాఎష్ణదేవరాయలు ఎంపీ పదవికి, వైసీపీకి రాజీనామా చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్లమెంట్ సీటు ఇవ్వకపోవడంతో ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పారు. లావు శ్రీకృా ఎష్ణదేవరాయలు బయటకు వెళ్లిపోవడంతో మరో యువనేతకు నర్సరావుపేట సీటు కన్ఫామ్ అయిందా ? నమ్మినబంటుగా ఉన్న ఆ నాయకుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. నర్సరావుపేట పార్లమెంట్ నుంచి వచ్చే ఎన్నికల్లో యనమల సాయి నాగార్జున యాదవ్ పోటీ చేస్తారని వైసీపీ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాడు-నేడు తీరును పర్యవేక్షించడానికి ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది. పాఠశాల విద్యా శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యలో కార్యకలాపాలను కొనసాగిస్తోంది. గతేడాది యనమల సాయి నాగార్జున యాదవ్ ను ఈ కార్పొరేషన్కు ఛైర్మన్గా నియమించింది.

**సీఎం జగన్ కు నమ్మినబంటు నాగార్జున**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం చాలా కీలకం. ఈ లోక్ సభ సీటులో ఎలాగైనా విజయం సాధించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగానే సిట్టింగ్ ఎంపీ శ్రీకృా ఎష్ణదేవరాయలుకు సీటు నిరాకరించారు. ఆయనకు గుంటూరు ఇస్తామని చెప్పడంతో పార్టీని వీడారు. నర్సరావుపేట స్థానం నుంచి యనమల సాయి నాగార్జున యాదవ్ ను బరిలోకి దించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో బీసీ ఓటర్ల జనాభా ఎక్కువగా ఉంది. అయితే పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి ఓసీలు పోటీ చేస్తున్నారు. దీనికి చెక్ పెడుతూ బీసీ సామాజిక వర్గానికి నాగార్జున యాదవ్ కు టికెట్ కన్ఫాం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తే వాటికి కౌంటర్ ఇవ్వడంలో నాగార్జున యాదవ్ ముందుంటారు. కొన్ని సమయాల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి ఏ మాత్రం వెనుకాడరు.

# సై అంటే సై

- తొలి ప్రసంగంతోనే సిక్సర్ కొట్టేసిన షర్మిల
- జగన్ సర్కార్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు
- సరికొత్త రాజకీయం మొదలుపెట్టిన వైఎస్ షర్మిల
- వైసీపీ శిబిరంలో మొదలైన టెన్షన్



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి వైఎస్ షర్మిల రాజకీయ పోకడ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయమే. ముక్కుసూటిగా, కుండబద్దలు కొట్టినట్టుగా అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో ఆమెకు ఆమే సాటి. పార్టీ సిద్ధాంతాన్ని, వైఖరిని ధైర్యంగా జనాల్లోకి తీసుకెళ్లడంలో ఆమె స్టైలే ప్రత్యేకం. తెలంగాణలో కేసీఆర్ వంటి రాజకీయ దిగ్గజాన్ని ఆమె సవాలు చేశారు. ముక్కుసూటిగా, కుండబద్దలు కొట్టినట్టుగా అభిప్రాయాన్ని వెలిబుచ్చడంలో ఆమెకు ఆమే సాటి. పార్టీ సిద్ధాంతాన్ని, వైఖరిని ధైర్యంగా జనాల్లోకి తీసుకెళ్లడంలో ఆమె స్టైలే ప్రత్యేకం. తెలంగాణలో కేసీఆర్ వంటి రాజకీయ దిగ్గజాన్ని ఆమె సవాలు చేశారు. సై అంటే సై అంటూ సవాళ్లు విసిరారు. ఇక అన్న జగన్ అవినీతి కేసులో జైళ్లో ఉన్నప్పుడు పార్టీని ఆమె ఏవిధంగా బతికించారో కూడా అందరికీ తెలుసు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గూటికి చేరాక కూడా ఆమె రాజకీయ శైలిలో ఎలాంటి అదురుబెదురు కనిపించడం లేదు. సుస్పష్టమైన రాజకీయ వైఖరిని ఆమె కనబర్చుతున్నారు. సీఎం సీటులో సొంత అన్న కూర్చున్నప్పటికీ ఆమె కచ్చితమైన రాజకీయ వైఖరిని ప్రదర్శిస్తున్నారు.

సీఎం జగన్‌కు ముచ్చెమటలు : ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సొంత అన్న సారథ్యంలోని వైసీపీ సర్కారుకు షర్మిల బాణం ఎక్కుపెట్టారు. తన ప్రసంగాలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు. వైసీపీ మైనస్ పాయింట్లపై గురి చూసి కొడుతున్నారు. మాటలతో బలంగా దాడి చేస్తున్నారు. కాంగ్రెస్ బలోపేతం లక్ష్యంగా జిల్లాల పర్యటన ఆరంభించిన షర్మిల తొలిరోజే జగన్ సర్కారుపై విరుచుకుపడ్డారు. తన మార్క్ స్టైల్‌లో ఆర్టీసీ బస్సులో ఇచ్ఛాపురం చేరుకున్నారు. పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సులోనే ప్రయాణించి సామాన్య ప్రయాణికులతో మాట్లాడి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఇచ్ఛాపురంలో మాట్లాడుతూ వైసీపీ సర్కారు నోర మెదపలేని స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ గెలిచినా బీజేపీ రాజ్యమేలుతోందని విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టారు. రాష్ట్రంలో కనీసం ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవలేకపోయిన బీజేపీతో వైసీపీ ప్రభుత్వం అంటకాగుతోందని మండిపడ్డారు. ఒక్క విషయంలోనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడంలేదని నిలదీశారు. ప్రత్యేక హోదా విషయాన్ని కూడా ఎందుకు అడగడంలేదని ప్రశ్నించారు. బీజేపీతో దోస్తీ, ప్రత్యేక హోదా విషయంలో జగన్ సర్కార్ సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని షర్మిల గట్టిగా ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నియంత పాలన సాగుతోందని వైఎస్ జగన్‌పై బలమైన దాడి చేశారు. షర్మిల విరుచుకుపడుతున్న తీరుకు వైసీపీ పెద్దలు వణికిపోతున్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ షర్మిల ఎంట్రీ ఇవ్వడంతో వైసీపీ శిబిరంలో టెన్షన్ మొదలైంది. ఇప్పటికే పార్టీలో అసంతృాఎప్త జ్వాలలు, వలసలు కొనసాగుతున్న వేళ షర్మిల ఎంట్రీ వైసీపీ నేతలు కలవరపడుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు , నారా లోకేశ్, పవన్ కల్యాణ్ తో పాటు తాజాగా వారికి షర్మిల తోడవ్వడంతో ఉలిక్కిపడుతున్నారు. ఎన్నికల ముందు షర్మిల ఎంట్రీ ఇవ్వడంతో ఏమైనా నష్టం జరుగుతుందా అని కంగారుపడుతున్నారు. మరి సొంత చెల్లి షర్మిలను ఎదుర్కొనే విషయంలో సీఎం జగన్, వైసీపీ పెద్దలు ఎలాంటి వ్యూహాలను రచిస్తారో వేచిచూడాలి.

తొలి ప్రసంగంతోనే సిక్సర్ కొట్టేసిన షర్మిల : ఆంధ్రప్రదేశ్‌లో తన రాజకీయ ప్రస్థానం ఆరంభంలోనే ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిల సిక్సర్ కొట్టేశారు. ఇక ముందు తన పొలిటికల్ బ్యాటింగ్ ఎలా ఉండబోతోందో తేటతెల్లం చేసేశారు. సొంత అన్న అన్న ముఖమాటం ఏ మాత్రం ఉండదని చాటారు. ఇలా ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి, అలా జగన్ సర్కార్ పై విమర్శల బాణాలు సంధించారు. జగన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ లో అభివృా ఎద్ధి అడుగంటిందని దుయ్యబట్టారు. తొలిరోజే పరిస్థితి ఇలా ఉంటే ముందు ముందు షర్మిల విమర్శల దాడి మరింత తీవ్రం అవ్వడం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇంత కాలం విభేదాలున్నా అటు అన్న జగన్ కానీ, ఇటు చెల్లి షర్మిల కానీ పరస్పర విమర్శలు చేసుకోలేదు. ఎదురుపడినా కొద్దిగా ముభావంగా ఉన్నా, పలకరింపులు, చిరునవ్వులు, కరచాలనాలు, ఆలింగనాలతో తమ అనుబంధం చెక్కు చెదరకుండా ఉందని చెప్పుకోవడానికి ప్రయత్నించారు. అంతెందుకు నిన్న మొన్న షర్మిల కుమారుడి పెళ్లి నిశ్చితార్థ వేడుకకు జగన్ హాజరయ్యారు. ఎక్కువ సమయం గడపక పోయినా ఆ కార్యక్రమానికి వెళ్లి మేనల్లుడిని ఆశీర్వదించి, చెల్లిని అభినందించి, ఆత్మీయంగా హగ్ చేసుకుని ఫొటో దిగారు.

## ఏపీలో కాంగ్రెస్ ఎన్నికల కసరత్తు




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ కసరత్తు ప్రారంభించింది. అభ్యర్థుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించింది. ఆశావహులు విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్‌కు దరఖాస్తులు అందించారు. మడకశిర నుంచి సుధాకర్, గుంటూరు తూర్పు నుంచి మస్తాన్ వలీ, బద్వేల్ నుంచి కమలమ్మ సమర్పించారు. పార్టీ తరవున పోటీ చేయాలనుకునే నాయకులు, కార్యకర్తలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని మాణికం ఠాగూర్ తెలిపారు. ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ తర్వలోనే ఏపీలో పర్యటిస్తుందని చెప్పారు. భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి పనిచేసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు.

## జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల కుట్ర




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం జగన్ వైనాట్ 175 వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ధి పొందాలనే కుట్ర దాగి ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. విజయవాడలో గావ్ చలో అభియాన్‌ను ఆమె ప్రారంభించారు. ఓటర్ల జాబితాలో వైసీపీ ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు. ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన సినీ నటుడు

## పృథ్వీరాజ్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎస్వీబీసీ మాజీ ఛైర్మన్, ప్రముఖ సినీ నటుడు పృాఎథ్వీరాజ్, ప్రముఖ సినీ నృా ఎత్య దర్శకుడు షేక్ జానీ మాస్టర్ లు బుధవారం జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పృాఎథ్వీరాజ్, జానీ మాస్టర్ లకు పార్టీ కండువాలు మెడలో వేసి, సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీ గెలువు కోసం కృాఎషి చేయాలని, పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఇరువురికి పవన్ కళ్యాణ్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో చురుగ్గా ముందుకు వెళ్లాలని, పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలు పంచుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా పృాఎథ్వీరాజ్ తన కుటుంబ సభ్యులను పవన్ కళ్యాణ్ కి పరిచయం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్

## క్యాలెండర్ ఆవిష్కరణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ క్యాలెండర్ ను విజయవాడలో ప్రభుత్వ ముఖ్య సలహా దారు సజ్జల రామకృాఎష్ణారెడ్డి మరియు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. విజయవాడ బందరు రోడ్డులోని శేష సాయి కళ్యాణ మండపంలో ఎస్సీ,ఎస్టీ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సజ్జల రామకృాఎష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ గజిటెడ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ తో పాటు, ఎస్సీ,ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు, ఎస్సీ,ఎస్టీ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెవి రమణ, ఎం.సునీల్ కుమార్ తో పాటు పలువురు అసోసియేషన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దివంగత టీడీపీ నేత పరిటాల

## రవీంద్రకు టీడీపీ ఘన నివాళి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దివంగత నేత, మాజీ శాసనసభ్యుడు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఘన నివాళులర్పించింది. బుధ వారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మాజీ మంత్రి రాజమండ్ర రూరల్ ఎమ్మెల్యే, గోరంట్ల బుచ్చయ్య చౌదరి సహా పలువురు నాయకులు పరిటాల రవి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ హత్యారాజకీయాల్లో ఆరితేరిన ఈ నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుట్రల వల్ల పరిటాల రవి హత్య కావించబడ్డాడు. ఎందరో యువకుల త్యాగం ఫలితంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంది. పార్టీ కోసం పోరాడినటువంటి కార్యకర్తలకు రక్షణగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ఉంటుంది. కేసులు నుంచి తప్పించుకు తిరగటం జగన్ రెడ్డికి సహజమైపోయింది.

# ఉత్తమ సింగరేణియన్‌గా జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్

● సంస్థకు అందించిన అత్యుత్తమ సేవలకు లభించిన గుర్తింపు
● రిపబ్లిక్ డే సందర్భంగా కొత్తగూడెంలో సన్మానించనున్న సిఎండి ఎన్.బలరామ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సింగరేణి వ్యాప్తంగా అత్యుత్తమంగా సేవలు అందించే అధికారులకు లభించే అత్యున్నతపురస్కారమైన ఉత్తమ సింగరేణియన్ అవార్డు ఈ ఏడాది జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్) ఎం.సురేష్ ను వరించింది .ప్రతీ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా ఏరియా నుంచి ఒక్కో అధికారిని ఉత్తమ అధికారి గా ..అలాగే అన్ని ఏరియాల్లో కలిపి అత్యుత్తమ అధికారుల్లో ఒకరిని ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేసి సన్మానించుకోవడం జరుగుతుంది. ఈ ఏడాది ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎం.సురేష్ పేరును అవార్డుల ఎంపిక కమిటీ సిఫార్సు చేసింది. గత 36 సంవత్సరాలుగా ఆయన కంపెనీకి అందించిన విశిష్ట సేవలను, సమర్థ నాయకత్వ పటిమను గుర్తించి ఉత్తమ సింగరేణి యన్ గా ఎంపిక చేయడం విశేషం. 1987 సంవత్సరంలో మైనింగ్ గ్రాడ్యుయేట్ ట్రైనీగా సింగరేణి సంస్థలో చేరిన ఆయన తన 36 సంవత్సరాల సర్వీసులో 34 సంవత్సరాలు కూడా బొగ్గు గనుల్లోని ఉత్పత్తి విభాగాలలో పనిచేయడం విశేషం. ప్రస్తుత ములుగు జిల్లా జంగాలపల్లిలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ.. జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) స్థాయికి చేరుకున్నారు. అలాగే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ఆఫీసర్ గా, సింగరేణి సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ గానూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ గా ఆయన పని చేసిన ఇల్లందు ,రామగుండం 2, శ్రీరాంపూర్ ఏరియాలలో నూటికి నూరు శాతం పైగా లక్ష్యాలు సాధించారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిచ్చి పనిచేసిన నేపథ్యం లో కేకే 5 గని మేనేజర్ గా, కోయగూడెం ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ గా ఆయన భారత రాష్ట్రపతి చేతుల మీదుగా రెండుసార్లు నేషనల్ సేఫ్టీ అవార్డు అందుకున్నారు.

# తెలంగాణలో నేవీ రాడార్ స్టేషన్

● దామగూడెం ఫారెస్ట్‌లో 1174 హెక్టార్ల భూముల బదిలీ
● సీఎం రేవంత్ రెడ్డితో తూర్పు నావికా దళం అధికారుల భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :భారత నావికా దళం తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకుంది. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్ ను ఉపయోగిస్తుంది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్ ఏర్పాటు చేయనుంది. దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లన్నీ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదు.

**ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ**

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కలిశారు. వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు.

**అటవీ పర్యావరణ శాఖ ఆమోదం**

2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నేవీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిదులు, భూసంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ దామగూడెం ఫారెస్ట్ ప్రోటెక్షన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా చూడటం, ఇతరులను అనుమతించేందుకు నేవీ అంగీకరించింది. ఇక్కడ నేవీ స్టేషన్ తో పాటు ఏర్పడే టౌన్షిప్లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్ లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులుంటారు. 2500 నుంచి 3000 మంది ఈ టౌన్షిప్లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్ఎఫ్ సెంటర్ పూర్తవనుంది.

# రుణమాఫీకి బడ్జెట్‌లో నిధులు

● ప్రత్యేకంగా రుణ సేకరణకు యోచన
● ప్రత్యేకంగా ఏర్పాటు కానున్న కార్పొరేషన్
● 40 వేల కోట్ల రూపాయల సమీకరణకు కసరత్తు
● గత బడ్జెట్‌లో లేని కేటాయింపులు
● పకడ్బందీగా అమలుకు సీఎం రేవంత్ సర్కారు శ్రీకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రజలకు భారీ హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో వాటిని అమలు చేసే దిశగా పెద్ద ఎత్తున ప్రభుత్వం తరఫున కసరత్తు జరుగుతున్నది. అయితే ప్రధానమైన హామీలలో ఒకటైన రుణమాఫీకి సంబంధించి ఈసారి ప్రత్యేకంగా బడ్జెట్ లో కేటాయింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు .ఆ దిశగా సీఎం ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగం ముమ్మరంగా కసరత్తు చేస్తున్నది.ప్రతి హామీని అమలు చేయాలంటే నిధులతో ముడిపడి ఉన్న కీలకమైన విషయం అయినందువల్ల సర్కారు ఆచితూచి అడుగు వేస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ముఖ్యంగా రైతులకు చాలా హామీలు ప్రకటించింది. అందులో రైతు రుణ మాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు డబ్బులు ప్రముఖంగా ఉన్నాయి. ఈసారి పాత పద్ధతిలోనే రైతు బంధు జమ చేస్తున్నారు. వానకాలం నుంచి రైతు భరోసా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు ఎకరానికి రూ.10 ఇస్తుండగా,రైతు భరోసాలో భాగంగా ఎకరానికి రూ. 15 వేలు ఇవ్వనున్నారు.గత బడ్జెట్లో రైతుబంధుకు రూ.15070 కోట్లు కేటాయించారు. గత సర్కారు 54 ఎకరాల వరకు రైతుబంధు అమలు చేస్తూ వస్తోంది. అయితే కొత్త ప్రభుత్వం రైతు భరోసాకు పరిమితులు విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకోసం వ్యవసాయశాఖ అధికారులు మరోవైపు మార్గదర్శకాలు నూతనంగా రూపొందించే పనిలో పడ్డారు.

ఇదివరకు బీడు భూములు, రియల్ ఎస్టేట్ భూములు, ప్రాజెక్ట కింద సేకరించిన భూములకు రైతు బంధు డబ్బులిచ్చారని వార్తలు వచ్చాయి. అలాగే ఎన్ని ఎకరాలున్నా కూడా రైతు బంధు ఇచ్చారు. వ్యాపారులు, సినీ ప్రముఖులకు రైతు బంధు వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.

రైతు భరోసాకు పరిమితులు విధించాలని డిమాండ్ ఎప్పటి నుంచో కొనసాగుతోంది. ఇక రైతు రుణ మాఫీకి సంబంధించి సర్కార్ అత్యంత వేగంగా అంతర్గతంగా కసరత్తు చేస్తోంది. రైతు రుణ మాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదన సిద్ధం చేశారు. గత బడ్జెట్లో వ్యవసాయానికి రూ.26,831కోట్లు కేటాయింపులు చేశారు. అయితే ఈ సారి అదనంగా మరో రూ.14వేల కోట్ల ప్రతిపాదనలు అధికారులు చేర్చారు. ఇందులో రైతు రుణ మాఫీ నిధులు లేవు. రుణ మాఫీ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది.

రైతు రుణ మాఫీ కటాఫ్ పై కూడా ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. గత సర్కారు చేస్తామని చెప్పిన రూ.లక్ష రుణమాఫీ దాదాపు రూ.22వేల కోట్ల వరకు ఉండగా, ఇందులో రూ.13వేల కోట్ల వరకే మాఫీ చేసింది. మిగిలిన రుణమాఫీతో పాటు తాజాగా రూ.2లక్షల రుణమాఫీకి నిధుల కేటాయింపుపై అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. రైతు రుణ మాఫీ కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొచ్చి రుణ మాఫీ చేసే అవకాశం ఉంది.

# బ్రిటిష్ హై కమిషనర్‌తో ముఖ్యమంత్రి భేటీ

## లండన్ పర్యటనపై ముచ్చటించిన సీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లండన్ లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్ లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నది నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు.

అదే మోడల్ లో హైదరాబాద్ లో మూసీనది పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సచివాలయంలో బ్రిటిష్ హై కమీషనర్ అలెక్స్ ఎల్లిస్ తో భేటీ అయ్యారు.

నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా చేపట్టనున్నట్లు సీఎం అన్నారు. మూసి నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు.

సీఎం దార్శనికతకు, నది పరీవాహిక ప్రాంత అభివృద్ధి చేపట్టటం పట్ల బ్రిటిష్ హై కమీషనర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, ఎకో టూరిజం కు తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమీషనర్ గారేత్ వైన్ ఓవేన్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా స్వీపర్, మొబైల్ టాయిలెట్ నిర్వాహకురాలు

● ఐదుగురు సర్పంచ్‌లకు ఆహ్వానం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: 75వ గణతంత్ర దినోత్సవం కోసం యావత్ భారత్ సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ఈ సారి 1500 మంది రైతులు వేడుకలకు హాజరవుతారు. ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వస్తున్నారు. ఎప్పటిలాగే శకటాల ప్రదర్శన, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు మహిళలు రిపబ్లిక్ డే వేడుకలకు అటెండ్ అవుతారు. వారిలో ఒకరు స్వీపర్ నారాయణమ్మ కాగా మరొకరు మొబైల్ షీ టాయిలెట్ నిర్వాహకురాలు నాగలక్ష్మి. వీరిద్దరిని రిపబ్లిక్ డే వేడుకల కోసం జీహెచ్ఎంసీ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఢిల్లీ పంపించారు. నారాయణమ్మ స్వస్థలం రంగారెడ్డి జిల్లా యాచారం. గత 22 ఏళ్లుగా గ్రేటర్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. బంజారాహిల్స్ కాలనీల్లో నిత్యం రోడ్లను ఊడుస్తుంటారు. సమయం దొరికితే చాలు భజన, భక్తి కార్యక్రమాలకు హాజరవుతారు. జానపద గీతం, రామాయణ, భారతాలను పాటలుగా పాడతారు. వేమన పద్యాల నుంచి సంస్కృత పద్యాలు చెబుతారు. నారాయణమ్మ గాత్రం విని ఎవరైనా ఫిదా కావాల్సిందే. అలాంటి నారాయణమ్మ ఈ సారి రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ ప్రతినిధిగా హాజరవుతారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన నాగలక్ష్మి. ఈమె రెండు డిగ్రీలు చేశారు. గత ఐదేళ్ల నుంచి కోదాడలో మొబైల్ టాయిలెట్ నిర్వాహకురాలిగా సేవలు అందిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 8.30 గంటలకు ఆటోకు బిగించిన టాయిలెట్ను ఊరంతా తిప్పుతారు. గుడి వద్ద, బస్టాండ్ దగ్గర, మార్కెట్ వద్ద మొబైల్ టాయిలెట్ ఉంచుతారు. మొబైల్ టాయిలెట్ వాడుకున్న వారి నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోరు. ఉచితంగా సేవ అందిస్తున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ఐదుగురు మహిళా సర్పంచ్‌లకు కూడా ఆహ్వానం వచ్చింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఐదుగురికి పిలువు వచ్చింది. ఖమ్మం జిల్లాకు చెందిన పాపిశెట్టి శైలజ, ములుగుకు చెందిన ఎం అనితారాణి, నాగర్ కర్నూల్‌కు చెందిన పి సురేఖ, సంగారెడ్డికి చెందిన బక్క రమాదేవి, వికారాబాద్‌కు చెందిన కాంతి లక్ష్మి ఉన్నారు. వీరంతా తమ భర్తలతో కలిసి వేడుకలకు రావాలని ఆహ్వానించారు.

# బీసీల సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**ముఖ్యమంత్రికి దాసు సురేష్ లేఖ, మంత్రి పొన్నంతో సమావేశం**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దశాబ్దకాలంగా తెలంగాణలో అపరిష్కృతంగా ఉన్న బీసీ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయానికి గతవారం నివేదికను సమర్పించామని అట్టి విషయాలపై బీసీ మంత్రి పొన్నంప్రభాకర్ తో భుదవారం సమావేశమయ్యామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ భుదవారం సెక్రటేరియట్ లోని మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసినలేఖలో సమగ్రంగా వివరించామని దాసు సురేష్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కోఆపరేటివ్ సొసైటీలకు ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 19 శాతానికి తగ్గించి బీసీ కార్పొరేషన్లు ఫెడరేషన్లకు పాలకమండళ్లను నియమించకుండా బీసీ నాయకత్వాన్ని అడుగడుగునా అణచివేసిన వైనాన్ని వివరించామన్నారు. ప్రభుత్వం త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లేఖలో కోరారు. మంత్రి పొన్నంప్రభాకర్ తో జరిగిన సమావేశంలో తెలంగాణలో బీసీల జనగణన, బీసీ డిక్లరేషన్ అమలు బీసీల విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలపై చర్చించామని దాసు సురేష్ మీడియాకు వివరించారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న బీసీ గురుకులాలకు సొంత భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు.. విద్యపై బడ్జెట్ కేటాయింపులను కేసీఆర్ ప్రభుత్వం క్రమంగా తగ్గించడాన్ని సంఖ్యాపరంగా మంత్రికి వివరించారు. 2014 -15-వార్షిక బడ్జెట్ లో 10 .89 శాతం విద్య కోసం వెచ్చించగా 2022 -23 నాటికి బడ్జెట్లో కేవలం6 .24 శాతం మాత్రమే వెచ్చించి ప్రైవేట్ యూనివర్సిటీలకు తెరతీసిందన్నారు., తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీలు రిజర్వేషన్లను కోల్పోయి విద్యకు దూరమయ్యారన్నారు. కొత్తగా ప్రారంభమైన ప్రైవేట్ యూనివర్సిటీలలో బీసీలకు రిజర్వేషన్లు సాధ్యమయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్సును జారీ చెయ్యాలని మంత్రిని దాసు సురేష్ కోరారు. బీసీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని త్వరలోనే బీసీ సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారని దాసు సురేష్ మీడియాకు తెలిపారు..ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు దొంత ఆనందం , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు భండారి పద్మావతి, ప్రధాన కార్యదర్శి ప్యారసాని దుర్గేష్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ బింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఓబీసీల అధ్యక్షునిగా గంధమల్ల ఆనంద్ గౌడ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గంధమల్ల ఆనంద్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతపరమైన కార్యక్రమాలతో ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన గంధ మల్ల ఆనంద్ కొడుకు అభినందనలు తెలిపారు. నూతనంగా రాష్ట్ర బిజెపి ఓబీసీ సెల్ అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేస్తామన్నారు. ఓబీసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని ఆ పథకాలను గత ప్రభుత్వంలో అమలు చేయలేదని విమర్శించారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓ బీసీల సంక్షేమానికి నిధులు మంజూరు చేసి వారి అభివృద్ధి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్, ఓబీసీ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి ఉపాధ్యక్షులు చింతల రామచందర్రెడ్డి, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కారణజన్ముడు

● అందుకే రామాలయాన్ని పూర్తి చేశారు ● రాముడు కోట్లాదిమందికి ఆదర్శ ప్రతినిధి ● కోట్లాదిమంది ఆత్మగౌరవం సమస్యను పరిష్కరించారు ● మోడీ అభివృద్ధిని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోంది ● బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 500 ఏండ్ల సుదీర్ఘ పోరాటాలతో అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణం జరిగిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. రాముడు జన్మించిన పుణ్యభూమిలో రామమందిరం నిర్మించాలని ప్రపంచంలోని సనాతన ధర్మీయులు ఎన్నో కలలుగన్నారని ముఖ్యంగా భవ్య మందిర నిర్మాణంలో కరసేవకుల పాత్ర కీలకమని, వారి త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఎంతోమంది వారి జీవితాలను త్యజించి, కుటుంబాలను వదులుకొని సుదీర్ఘ పోరాటం చేశారని తెలిపారు. కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నరేంద్ర మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని డాక్టర్ కె.లక్ష్మణ్ తెలిపారు. అయితే సనాతన ధర్మాన్ని నాశనం చేయడమే కొన్ని రాజకీయ పార్టీలు పనిగా పెట్టుకున్నాయని మండిపడ్డారు. ధర్మాన్ని నాశనం చేయాలనుకునేవారు.. చివరికి వారే నాశనమవ్వకతప్పదని హెచ్చరించారు. భాగ్యనగర్ శివాజీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముద్రించిన చత్రపతి శివాజీ సేవా పురస్కార్ పుస్తకాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలందరికీ రామనామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భాగ్యనగర్ శివాజీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ సేవా పురస్కార్ పుస్తకాన్ని ముద్రించినందుకు అభినందనలు. 500 ఏండ్ల సుదీర్ఘ పోరాటాలతో అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణం జరిగింది. రాముడు జన్మించిన పుణ్యభూమిలో రామమందిరం నిర్మించాలని ప్రపంచంలోని సనాతన ధర్మీయులు ఎన్నో కలలుగన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంలో కరసేవకులు చూపిన చొరవ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. కరసేవలో పాల్గొన్న కరసేవకులు అందరికీ పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. బాబర్ భారతదేశం మీద దాడి చేసి విధ్వంసం సృష్టించి అయోధ్యలోని రామ మందిరంపై దాడి చేసి వివాదస్పద కట్టడాన్ని(మసీదు)ను నిర్మించాడు. ఆనాడు విశ్వహిందూ పరిషత్ పిలువు మేరకు సాధుసంతులు, దైవ భక్తులు, దేశభక్తులు సుదీర్ఘ పోరాటం చేశారు.

వీహెచ్పీ తలపెట్టిన కార్యక్రమానికి బీజేపీ మద్దతిస్తూ తీర్మానం ప్రకటించింది. గుజరాత్లోని సోమ నాథ్ నుంచి అయోధ్యకు పాదయాత్ర చేయాలని ఎల్కే అద్వానీ గారు సంకల్పించారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ, నిద్ర మత్తులో తూగుతున్న శాసనకర్తలకు బుద్ధివచ్చేలా అద్వానీ గారు గుజరాత్ నుంచి సోమనాథ్ రథయాత్ర ప్రారం భించారు. రథయాత్ర ద్వారా అద్వానీ దేశంలోని హిందు వుల్లో చైతన్యం నింపారు.

కాంగ్రెస్ పార్టీ లౌకికవాదం ముసుగులో హిందువుల మనోభావాలను కించపర్చడం, ఆలోచనలను వ్యతిరేకిస్తూ మోసం చేస్తూ వచ్చింది. నరేంద్ర మోదీ కారణజన్ముడిగా ప్రధానిగా అయినప్పటి నుంచి దేశంలోని అనేక సమస్యలకు పరిష్కారమార్గం చూపారు.

# ఫలించిన ముఖ్యమంత్రి చొరవ

● రాజధాని నగరంలో స్కై వాక్ ● రక్షణ శాఖ భూములు అప్పగించిన కేంద్రం ● 3380 చదరపు గజాల ఢిఫెన్స్ భూమి ఇచ్చేందుకు ఒప్పందం ● ప్రకటించిన హెచ్ఎండిఏ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ సిటీలో మెహదీపట్నంలో స్కై వాక్ నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. త్వరలోనే స్కై వే నిర్మించనున్నట్లు హెచ్ఎండిఏ ప్రకటించింది. పెరిగిన ట్రాఫిక్ రద్దీ కారణంగా రోడ్లపై నడిచి వెళ్లే వారి భద్రత దృష్ట్యా ఇక్కడ స్కై వే నిర్మించాలనే ప్రతిపాదనలు ఎప్పటినుంచే ఉన్నాయి. రైతు బజార్ ప్రాంతంలో ఉన్న తమ భూములను ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించకపోవటంతో పీటముడి పడింది. రక్షణ శాఖ పరిధిలోని 0.51 ఎకరాల స్థలం తమకు బదిలీ చేయాలని గత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో స్కై వాక్ పనులు నిలిచిపోయాయి. దీంతో అత్యంత రద్దీ ఉండే మెహదీపట్నం రైతు బజార్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోయింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే సిటీలో ట్రాఫిక్ రద్దీని అధిగమించే చర్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

జనవరి 5వ తేదీన ఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రత్యేకంగా రక్షణ శాఖ మంత్రిని కలిశారు. అక్కడున్న రక్షణ శాఖ భూములను తమకు బదిలీ చేయాల్సిన అవసరాన్ని వివరించటంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. అక్కడున్న ఢిఫెన్స్ జోన్ కు ఇబ్బంది లేకుండా కేంద్ర ప్రభుత్వం సూచించిన మార్పులకు అనుగుణంగా స్కై వే డిజైన్ లో సీఎం పలు మార్పులు చేయించారు. సవరించిన కొత్త ప్రతిపాదనలను ఇటీవలే కేంద్రానికి పంపించారు. స్కై వే నిర్మాణానికి అవసరమైన మేరకు భూముల కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆమోదం తెలిపింది. మొత్తం 3380 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించనుంది. బదిలీ చేసిన భూములకు బదులుగా కేంద్రం ఢిఫెన్స్ విభాగానికి రూ.15.15 కోట్ల విలువైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది.

మరి కొంత స్థలానికి పదేండ్ల పాటు లైసెన్స్ రుసుం చెల్లించాలనే నిబంధన విధించింది. నాలుగు వారాల్లోనే ఈ భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ అంగీకరించింది. దీంతో మెహదీపట్నం స్కై వాక్ పనులకున్న ప్రధాన అడ్డంకి తొలిగిపోయింది. ముంబాయి హైవే లో అత్యంత కీలకమైన రైతు బజార్ జంక్షన్ లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. వీలైనంత వేగంగా ఈ స్కైవే నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సూర్య
విజయవాడ
గురువారం
25 జనవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలకు శక్తివంతమైన హక్కు ఇవ్వబడింది. ఓటు వేయడం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. దేశ భవిష్యత్తు మనం వేసే ఓటు మీదనే ఆధారపడి ఉంటుంది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. బలమైన దేశాన్ని సృష్టించేందుకు, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ఓటు చాలా అవసరం. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఇక్కడ ప్రతి పౌరుడు ఓటు వేయడానికి ప్రాథమిక హక్కును కలిగి ఉంటాడు. మనం ఓటు వేసినప్పుడు మన విలువలు అమలులోకి వస్తాయి మరియు మన గొంతులు వినబడతాయి. ఓటు ద్వారానే మనం సరైన నాయకుడిని ఎన్నుకుంటాం. సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే దేశ ప్రగతికి, అభివృద్ధికి ఆటంకం ఏర్పడి దేశ ప్రజల రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కుంటుపడుతుంది. ఓటు వేయకపోతే ఫిర్యాదు చేసే హక్కును కోల్పోతాం. ఓటు విలువైనది. ఇది ప్రజాస్వామ్య సమాజంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాధనం మరియు మనం దానిని ఉపయోగించాలి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఓటు గురించి తెలుసుకునే ఉద్దేశ్యంతో ఎన్నికలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం జనవరి 25 వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవంగా 2011సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం.

జాతీయ ఓటర్ల దినోత్సవం భారతదేశ ప్రజలకు ముఖ్యమైన రోజు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతను పెంపొందించడం, ఓటు గురించి అవగాహన పెంచడం మరియు సమాచారాన్ని అందించడం సాధారణ ప్రజలలో అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల ప్రక్రియలో యువ ఓటర్లు పాల్గొనేందుకు,

## బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది

ప్రోత్సహించేందుకు 2011లో జనవరి 25న తొలిసారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. 18 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు, ఎన్నికల రికార్డుల్లో పాల్గొనడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని, వారి నమోదు స్థాయి కొన్ని సందర్భాల్లో 20 నుంచి 25 శాతానికి తగ్గిపోవడంతో సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు, దేశవ్యాప్తంగా 8.5 లక్షల పోలింగ్ కేంద్రంలలో ప్రతి సంవత్సరం జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయస్సు వచ్చే అర్హతగల అన్ని ఓటర్లు గుర్తించడానికి తీవ్ర ప్రయత్నాలు చేపట్టాలని భారత ఎన్నికల కమిషను నిర్ణయించింది. ఇటువంటి అర్హత కలిగిన ఓటర్లు సమయానికి నమోదు చేసి ప్రతి సంవత్సరం జనవరి 25న వారి ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డు అందచెయ్యాలని, ఈ చొరవ యువతకి సాధికారత, వారి బాధ్యతలను నిర్వర్తించటానికి స్ఫూర్తినిస్తుందని, ఈ అవసరాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం ఈ రోజును జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కొత్త ఓటర్లను శక్తివంతం చేయడానికి, ఉదాసీనతను ఎదుర్కోవడానికి మరియు దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో చురుకుగా నిమగ్నమైన యువతను పెంపొందించడానికి ఇది ఉద్దేశపూర్వక చర్య. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం మరియు నమోదును పెంచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. జాతీయ ఓటర్ల దినోత్సవం పౌరులకు వారి ఎన్నికల హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. చురుకైన పౌరులపై బలమైన ప్రజాస్వామ్యం నిర్మించబడుతుందని నొక్కి చెప్పినందున జాతీయ ఓటర్ల దినోత్సవం చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. మార్పు తీసుకొచ్చే శక్తి అర్హులైన ప్రతి ఓటరు చేతుల్లోనే ఉందని ఇది గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువత ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి ఎన్నికల ప్రక్రియలో ఎక్కువ మంది పాల్గొనేలా ప్రోత్సహించడం మరియు అర్హులైన ఓటర్ల నమోదును పెంచడమే ఈ రోజు ప్రధాన కార్యక్రమం. ఇది స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది. ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కలిగించి దేశాభివృద్ధిలో దాని పాత్రపై అవసరాన్ని తెలుపుతుంది. జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుక ఎన్నికల జవాబుదారీతనం మరియు పారదర్శకతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో మనమందరం పోషించే కీలక పాత్రను గుర్తు చేస్తుంది. ఇది ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియ మరియు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. యువత ఆకాంక్షలు ప్రతిబింబించే ఉద్దేశ్యంతో 1988లో ప్రజాస్వామ్యంలో యువ గొంతులు పోషించే కీలక పాత్రను గుర్తించి అర్హతగల ఓటరు వయస్సును 21 నుండి 18కి తగ్గించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం అధికరణ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది. ఓట్లు వేసిన అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారు.

ఈయన పేరు శ్యామ్ శరణ్ నేగి. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. యాదృచ్ఛికంగా ఈ వ్యక్తిని స్వతంత్ర భారతదేశపు మొదటి ఓటరుగా రికార్డ్ సృష్టించాడు. 1947లో బ్రిటిష్ పాలన ముగింపు తరువాత భారతదేశంలో 1951లో మొదటిసారిగా జరిగిన సాధారణ ఎన్నికలలో మొదటి ఓటు వేసాడు. శరణ్ నేగి 1917 జూలై 1న హిమాచల్ ప్రదేశ్‌లోని కల్పాలో జన్మించారు. అక్టోబర్ 25 ,1951 నాడు కిన్నెర్లో మొదటిసారిగా ఓటు వేశారు.

ఓటు హక్కు పౌరులకు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునే మరియు ఎన్నికైన నాయకులను జవాబుదారీగా ఉంచే అధికారాన్ని ఇస్తుంది. పౌరులు తమ ప్రతినిధులను ఎన్నుకునే హక్కును వినియోగించుకోవడానికి మరియు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొనడానికి ఇది అనుమతిస్తుంది. ఓటింగ్ ద్వారా, వ్యక్తులు తమ ఎన్నికైన అధికారులను వారి చర్యలు మరియు విధానాలకు జవాబుదారీగా ఉంచే అధికారం కలిగి ఉంటారు. ఓటింగ్ అనేది సామాజిక మరియు రాజకీయ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, న్యాయమైన మరియు పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియను నిర్ధారిస్తుంది.ప్రజల సంకల్పం మరియు ఆకాంక్షలను ప్రతిబింబించే ప్రభుత్వాన్ని స్థాపించడంలో ఇది సహాయపడుతుంది. ఓటు వేయడం ద్వారా, పౌరులు వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను తెలియజేయడానికి మరియు దేశ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉంది. ఓటింగ్ సమాజంలోని అట్టడుగు వర్గాలకు అధికారం కల్పిస్తుంది, వారి జీవితాలను ప్రభావితం చేసే విషయాలలో చెప్పడానికి వీలు కల్పిస్తుంది. ఓటు వేయడం ఒక హక్కు మాత్రమే కాదు...! పౌర కర్తవ్యం కూడా ...! ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా వ్యక్తులు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొంటారు మరియు దేశం యొక్క మొత్తం పురోగతికి దోహదం చేస్తారు. పౌరులందరూ ఓటు వేయడాన్ని దేశ నిర్మాణానికి తమ సహకారంగా భావించాలి, 'దేశం ప్రధానం' అనే స్ఫూర్తితో ఓటు వేయాలి.

ఎన్నికల ప్రక్రియ, నమోదు విధానాలు మరియు సమాచార ఓటింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి ఓటర్లకు అవగాహన కల్పించడానికి భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రచారాలను ప్రారంభించింది. ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లను నమోదు చేసుకోవడానికి ప్రత్యేక ఓటరు నమోదు డ్రైవ్‌లు నిర్వహించబడతాయి. వికలాంగులతో సహా ఓటర్లందరికీ పోలింగ్ స్టేషన్లు అందుబాటులో భారత ఎన్నికల సంఘం ఉండేలా నిర్ధారిస్తుంది. ఓటరు అవగాహన సందేశాలను వ్యాప్తి చేయడానికి మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఉపయోగించబడతాయి. ప్రభుత్వ విభాగాలు మరియు మీడియా గ్రూపులు వంటి వాటాదారులకు కూడా ఓటర్లలో సహకారం కోసం వారి అత్యుత్తమ పాత్రకు జాతీయ అవార్డులు ఇవ్వబడతాయి.

# గంటా రాజీనామా ఆమోదం వెనుక జగన్ వ్యూహం

జనక మోహన రావు దుంగ
8247045230

- మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కు వ్యతిరేకంగా గంటా రాజీనామా
- అప్పుడే ఆమోదిస్తే... ఉప ఎన్నిక వచ్చే అవకాశం
- అదే జరిగితే స్టీల్‌ప్లాంట్ ఉద్యమం పతాక స్థాయికి చేరేది
- అధికార పార్టీ శాసనసభ్యుల రాజీనామాలకు డిమాండ్లు వినిపించే చాన్స్
- అందుకే మూడేళ్లు మగ్గబెట్టి ఇప్పుడు రాజీనామా ఆమోదం
- మరి 9 మందిపైనా వేటుకు రంగం సిద్ధం చేస్తున్న అధికార వైసిపి

సార్వత్రిక ఎన్నికల ముంగిట ఏపీ సీఎం జగన్ చంద్రబాబుకు షాక్ ఇచ్చారు. గంటా శ్రీనివాసరావు రాజీనామాని ఆమోదించారు. ఎప్పుడో మూడేళ్ల కిందట విశాఖ స్టీల్ ప్లాంట్ కు మద్దతుగా గంటా శ్రీనివాసరావు రాజీనామా చేశారు. రాజీనామా ఆమోదం కోసం నేరుగా స్పీకర్ ను కలిశారు. కానీ అప్పట్లో ఆమోదించకుండా స్పీకర్ పెండింగ్ లో పెట్టారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం ఉద్ధృతంగా జరుగుతున్న సమయంలో ఎవరూ ఊహించని విధంగా గంటా రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక హోదా సహా అన్ని విషయాల్లో కేంద్రం వద్ద తలవంచిన జగన్ ప్రభుత్వం.. విశాఖ ఉక్కుని ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్నీ ధిక్కరించే పరిస్థితిలో లేదు. కనీసం అసంతృప్తి వ్యక్తం చేసే ధైర్యం కూడా జగన్‌కు లేదు. అలాంటి పరిస్థితుల్లో గంటా వంటి సీనియర్ ఎమ్మెల్యే రాజీనామాను ఆమోదిస్తే... విశాఖ ఉక్కు కోసం పదవిని త్యాగం చేసిన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఆయనకు పేరు వచ్చేస్తుందని, ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులూ రాజీనామా చేయాలన్న డిమాండ్‌లు వస్తాయని వైకాపా అగ్రనేతలు భయపడ్డారు. గంటా బాటలో మరికొందరు విపక్ష ఎమ్మెల్యేలు రాజీనామాలకు సిద్ధపడి, ఉద్యమం ఉద్ధృత రూపందాల్చేది. అప్పుడు విధిలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా దానికి మద్దతివ్వాల్సి వస్తుందని, అది కేంద్ర పెద్దల ఆగ్రహానికి కారణమవుతుందని అప్పట్లో జగన్ ఆందోళన చెందినట్లు విపక్షాలు ఆరోపించాయి.

గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదించి ఆయన ప్రాతినిధ్యం వహించిన విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఉప ఎన్నిక పెడతారని అంతా భావించారు. విశాఖ రాజధాని నేపథ్యంలో రెఫరెండంగా తీసుకొని ఎన్నిక నిర్వహిస్తారని విశ్లేషణలు వచ్చాయి. కానీ అటువంటిదేమీ జరగలేదు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా, ఎన్నికల షెడ్యూల్ వెల్లడించనున్న తరుణంలో రాజీనామా ఆమోదించడంపై రకరకాల విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గంటా రాజీనామా చేయగా.. ఇప్పటి వరకు పెండింగ్‌లో పెట్టిన స్పీకర్.. ఇప్పుడు ఆమోద ముద్ర వేయడంపై గంటా శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. విశాఖ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని గంటా శ్రీనివాసరావు చెప్పారు. మూడేళ్ళుగా రాజీనామాను స్పీకర్ కోల్డ్ స్టోర్లో పెట్టేశారని.. తాను రాజీనామా చేసినప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసి వచ్చి ఉంటే స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సాధ్యం అయ్యివుండేదన్నారు. రాజ్యసభలో ఓటు వేసేందుకు ఉన్న అన్ని అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధమన్నారు. విలువలకు జగన్మోహన్ రెడ్డి సిలువ వేస్తున్నారని.. 50మందికి పైగా ఎమ్మెల్యేలు వైసీపీ అధిష్టానంపై అసంతృప్తిగా వున్నారని ఆయన అన్నారు.



కానీ ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముంగిట గంటా రాజీనామాను స్పీకర్ ఆమోదించడం వెనుక జగన్ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో వైసీపీకి లైన్ క్లియర్ చేసేందుకే ఈ ఎత్తుగడ వేసినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా నలుగురు వైసీపీ ఎమ్మెల్యేలు వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ గూటికి చేరిన నేపథ్యంలో గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ ఆమోదించడం గమనార్హం.

గంటా రాజీనామా ఆమోదంతో పాటు 9 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని జగన్ చూస్తున్నారు. వైసీపీ నుంచి టీడీపీలోకి ఫిరాయించిన ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవెల్లి శ్రీదేవి లపై వేటు వేయాలని జగన్ భావిస్తున్నారు. అదే సమయంలో టిడిపి నుంచి వైసీపీలోకి ఫిరాయించిన వల్లభనేని వంశీ మోహన్, కరణం బలరాం, వాసుపల్లి గణేష్ కుమార్, మద్దాలి గిరి, జనసేన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదులపై టిడిపి, జనసేన ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే స్పీకర్ కేవలం టిడిపిలో చేరిన వైసీపీ ఎమ్మెల్యేలపై వేటు వేస్తారా? లేకుంటే వైసీపీలో చేరిన టిడిపి, జనసేన ఎమ్మెల్యేలపై వేటు వేస్తారా? అన్నది చూడాలి.

గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం ఆరు స్థానాలకు నోటిఫికేషన్ వచ్చింది. అప్పటికే నలుగురు టిడిపి ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. దీంతో టీడీపీ సంఖ్యాబలం 19కి పడిపోయింది. అయినా సరే ఆ ఎన్నికల్లో టిడిపి పోటీ చేసింది. మొత్తం ఆరు స్థానాలకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో చివరి స్థానానికి పోటీ పెట్టింది. అయితే టిడిపి 19 మంది ఎమ్మెల్యేలకు తోడు ఆత్మ ప్రబోధానుసారం తాము ఓటు వేస్తామని వైసీపీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. టిడిపి వైపు మొగ్గు చూపారు. ఈ లెక్కన టిడిపి 21కి చేరుకోవాలి. కానీ అనూహ్యంగా టిడిపి అభ్యర్థికి 23 ఓట్లు పడ్డాయి. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవెల్లి శ్రీదేవి క్రాస్ ఓటింగ్ చేశారని అనుమానించిన వైసీపీ హై కమాండ్ ఆ నలుగురు సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇప్పుడు వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతోంది.

అయితే వైసీపీలో చేరిన టిడిపి ఎమ్మెల్యేలలో మద్దాలి గిరికి ఇప్పటికే హై కమాండ్ మొండి చేయి చూపింది. కరణం బలరాం, వాసుపల్లి గణేష్ కుమార్ విషయంలో కూడా స్పష్టత లేదు. వారికి టిక్కెట్లను ఇంతవరకు ఖరారు చేయలేదు. దీంతో వారు సైతం ఎదురు తిరిగే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 80 మంది అభ్యర్థులను మార్చుతూ జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 2తో ఏపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగుస్తుంది. ఫిబ్రవరి, మార్చిలో రాజ్యసభ ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాల్సి ఉన్నందున జగన్ జాగ్రత్త పడుతున్నారు. అందులో భాగంగానే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదమని టాక్ నడుస్తోంది. రాజ్యసభ ఎన్నికల్లో అసంతృప్తులు ప్రభావం చూపే అవకాశం ఉందని జగన్ అనుమానిస్తున్నారు. అందుకే టిడిపిలో చేరిన వారితో పాటు వైసీపీలోకి వచ్చిన వారిపై అనర్హత వేటు వేయిస్తే అసంతృప్తులను తగ్గించుకోవాలని చూస్తున్నారు. ఒక్కో రాజ్యసభ సీటుకు 45 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఈ లెక్కన 135 మంది ఎమ్మెల్యేలను ఎలాగైనా తన వద్ద ఉంచుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే రాజ్యసభ సీటు దక్కించుకోవాలంటే చంద్రబాబుకు 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఒకవైపు అనర్హత వేటు, మరోవైపు ఎమ్మెల్యేలను కట్టడి చేయడం ద్వారా చంద్రబాబుకు షాక్ ఇవ్వాలని జగన్ భావిస్తున్నారు. అందులో ఎంతవరకు సఫలీకృతులవుతారో చూడాలి.

# మైండ్‌గేమ్ ఆడుతున్న సిఎం రేవంత్

- అన్నారం బ్యారేజీ వద్ద పడ్డ పడ్డ బుంగలు పై ఆరాలు
- రెండు మూడు రోజుల్లో మధ్యంతర నివేదిక
- రూ.3,200 కోట్లు దుర్వినియోగం అయినట్లు ప్రాధమిక అంచనా
- మెదక్ జిల్లా ఎమ్మెల్యేలు కలవటం వెనుక ఎవరున్నారని గులాబీ బాస్ ఆరాలు
- అభివృద్ధికోసం ఎవరొచ్చినా కలుపుకుపోతామంటున్న కాంగ్రెస్

విద్య వెంకట్ - తెంగాణ బ్యూరో
9391618181



తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. గత రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇతర రాజకీయ పార్టీల నుండి గెలుపొందిన నేతలను అధికార పార్టీలో చేర్చుకొని ఆయా పార్టీల ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన టిఆర్ఎస్ కు గడ్డుకాలం వచ్చిందంటే అవుననే అనిపిస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 50 రోజుల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మైండ్‌గేమ్ మొదలు పెట్టారా..? ఆరు గ్యారంటీల అమలుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బీఆర్ఎస్ టార్గెట్‌గా ముఖ్యమంత్రి పావులు కదుపుతున్నారా? బీఆర్ఎస్‌ను డిఫెన్స్‌లో పడేసే వ్యూహం అమలు చేయబోతున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది కాంగ్రెస్ వర్గాల నుంచి. ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. వీరిని చూసి, ఓడిపోయిన మంత్రులు, నాయకులు, నేతలు కూడా కాంగ్రెస్‌పై ఇష్టానుసారం విమర్శలు చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ సర్కార్‌ను నిత్యం నిలదీస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రతిపక్ష నేతగా ప్రభుత్వంపైనే ఎదురు దాడి చేస్తున్నారు. ఇన్నాళ్లూ మౌనంగా గమనిస్తూ వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇప్పుడు మైండ్ గేమ్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సుమారు రూ.80 వేల కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించిన మూడేళ్లకే ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. అన్నారం బ్యారేజీ వద్ద బుంగలు పడ్డాయి. సుందిళ్ల పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టులో అవినీతిని వెలికి తీసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు మొదలు పెట్టింది. ఈమేరకు విజిలెన్స్‌ను రంగంలోకి దించింది. రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ కార్యాలయాల్లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అన్నింటిని హైదరాబాద్ కార్యాలయానికి తీసుకెళ్లారు. దీంతో ఒక్కసారిగా బీఆర్ఎస్‌లో భయం మొదలైంది.కాళేశ్వరం ప్రాజెక్టు రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు ప్రాజెక్టులో భారీగా అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించాయి. రూ.3,200 కోట్లు దుర్వినియోగం అయినట్లు నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను రెండ మూడు రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉంది. ఈ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుతోపాటు పలువురు నీటిపారుదల శాఖ అధికారులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరింత విచారణ కోసం ఒకరిద్దరిని అరెస్ట్ కూడా చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్‌లో కలవరం మొదలైంది.కేసీఆర్ కూతురు కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తారని వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలర్ట్ అవుతున్నారని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందించారు. నిన్న ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అంశంపై రఘునందన్ రావు స్పందించారు. బీఆర్ఎస్ పార్టీలో బావబామ్మర్దులకు పడటం లేదని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రోద్బలం లేకుండా నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు.

కర్మ సిద్ధాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని రఘునందన్ రావు చురక అంటించారు. ఎవరు ఏం చేస్తే అదే వారికి తిరిగి వస్తుందనడానికి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. మనం చేసింది తిరిగి వస్తుందన్నారు. మెజార్టీ ఉన్నప్పటికీ అప్పుడు బీఆర్ఎస్... ఇప్పుడు కాంగ్రెస్... ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. పార్టీలను చీల్చడానికి... ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి బీఆర్ఎస్‌కు ఏడేళ్లు పడితే కాంగ్రెస్ పార్టీకి ఏడు నెలలు కూడా పట్టలేదని విమర్శించారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా బీఆర్ఎస్ నాయకుల్లో మార్పు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పెద్ద జీరో కావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ ఓటు బంగాళాఖాతంలో వేసినట్లే అన్నారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో నిన్నటి వరకు బీఆర్ఎస్ నేతలకు గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్నారు. ఈ దుష్టసంప్రదాయం తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. 2009లో కేసీఆర్ అధ్యక్ష పీఠాన్ని లాక్కోవడానికి జరిగిన కొట్లాట ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్‌లో జరుగుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని కేటీఆర్ అనడం దారుణమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పదహారు లోక్ సభ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి 90 అసెంబ్లీ సీట్లు ఉన్నప్పుడే లోక్ సభ ఎన్నికల్లో సింగిల్ డిపాజిట్‌కు పరిమితమైందని... ఇప్పుడు 12 గెలుచుకుంటామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీని గల్లీలో కాంగ్రెస్, ఢిల్లీలో బీజేపీ దరి చేరనీయవన్నారు. ఒకవైపు కాళేశ్వరం అవినీతిపై ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతుండగా, మరోవైపు బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డిని కలవడం గులాబీ పార్టీని మరింత టెన్షన్ పెడుతోంది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వారికి తెలియకుండా, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా నియోజకవర్గ అభివృద్ధి పేరుతో సీఎం రేవంత్‌ను కలవడం ఇటు బీఆర్ఎస్ పార్టీలో, అటు తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో సరికొత్త చర్చకు దారితీసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారతారన్న ప్రచారం ఊపందుకుది. బీజేపీ నేత రఘునందన్‌రావు అయితే ఓ అడుగు ముందుకు వేసి మాజీ మంత్రి హరీశ్‌రావుయే వారిని సీఎం రేవంత్ వద్దకు పంపించారని ఆరోపించారు. త్వరలో ఆయన నేతృత్వంలో పార్టీ చీలిపోతుందని సంచలన కామెంట్స్ చేశారు. మరోవైపు నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను కలవడంపై రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ స్పందించారు. తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఉందని తెలిపారు. ఎవరైనా సీఎంను కలవొచ్చని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎవరు ముందుకు వచ్చినా కలుపుకుపోతామని శ్రీధర్‌బాబు అన్నారు. ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరికపై తనకు ఎలాంటి సమాచారం లేదని దామోదర రాజనర్సింహ తెలిపారు.

ఒకవైపు లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్‌ను వరుస పరిణామాలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి సైలెంట్‌గా పని చేసుకుపోతుండడం ఇప్పుడు రాజకీయాల్లో కాక రేపుతోంది. తెలంగాణలోని మరో బ్యారేజీలో లీకేజీ కలకలం సృష్టిస్తోంది. ఇటీవలే మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడం, బ్యారేజీ గోడలకు బీటలు రావడం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే మరో బ్యారేజీలో లీకేజీ ఏర్పడింది. బ్యారేజ్ గేట్లు మూసేసినా కింద నుంచి ఊట ఉబికి రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇసుక సంచులతో నీటి ఊటలను ఆపే ప్రయత్నం చేస్తున్నారు. విషయం బయటకు రావడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులలో ఆందోళన వ్యక్తమయింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం సరస్వతి బ్యారేజీ నీటి నిల్వ సామర్థ్యం 10.87 టీఎంసీలు. ప్రస్తుతం ఇందులో 5.71 టీఎంసీల నీటిమట్టం ఉంది. దీంతో ఒక గేటును ఎత్తి 2,357 టీఎంసీల నీటిని అధికారులు కిందికి విడుదల చేశారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీలో పిల్లర్ నెంబర్ 15 నుంచి 20 వరకు ఇటీవల కుంగిపోయింది. బ్యారేజీ గోడలకు పగుళ్లు వచ్చాయని మీడియాలో కథనాలు ప్రసారమయ్యాయి. అధికారులు స్పందించి కుంగిన పిల్లర్లను పరిశీలించారు. కేంద్ర బృందం కూడా వచ్చి పరిశీలించింది. కాగా, లక్ష్మీ బ్యారేజీ నిర్మాణ దశలోనే 20వ నెంబర్ పిల్లర్ వద్ద పగుళ్లు వచ్చాయని అప్పట్లో ప్రచారం జరిగింది. తాత్కాలిక మరమ్మతులు చేసి బ్యారేజీని ప్రారంభించారనే ఆరోపణలూ వినిపించాయి. తాజాగా పిల్లర్లు కుంగిపోవడంతో బ్యారేజీలోకి నీటి ఎత్తిపోతలను నిలిపేసినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా కేసీఆర్ కూతురు కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తారని వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలర్ట్ అవుతున్నారని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందించారు. నిన్న ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అంశంపై రఘునందన్ రావు స్పందించారు. బీఆర్ఎస్ పార్టీలో బావబామ్మర్దులకు పడటం లేదని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రోద్బలం లేకుండా నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు.

కర్మ సిద్ధాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని రఘునందన్ రావు చురక అంటించారు. ఎవరు ఏం చేస్తే అదే వారికి తిరిగి వస్తుందనడానికి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. మనం చేసింది తిరిగి వస్తుందన్నారు. మెజార్టీ ఉన్నప్పటికీ అప్పుడు బీఆర్ఎస్... ఇప్పుడు కాంగ్రెస్... ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. పార్టీలను చీల్చడానికి... ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి బీఆర్ఎస్‌కు ఏడేళ్లు పడితే కాంగ్రెస్ పార్టీకి ఏడు నెలలు కూడా పట్టలేదని విమర్శించారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత కూడా బీఆర్ఎస్ నాయకుల్లో మార్పు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పెద్ద జీరో కావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ ఓటు బంగాళాఖాతంలో వేసినట్లే అన్నారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో నిన్నటి వరకు బీఆర్ఎస్ నేతలకు గుర్తుకు లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదన్నారు. ఈ దుష్టసంప్రదాయం తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. 2009లో కేసీఆర్ అధ్యక్ష పీఠాన్ని లాక్కోవడానికి జరిగిన కొట్లాట ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్‌లో జరుగుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని కేటీఆర్ అనడం దారుణమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పదహారు లోక్ సభ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి 90 అసెంబ్లీ సీట్లు ఉన్నప్పుడే లోక్ సభ ఎన్నికల్లో సింగిల్ డిపాజిట్‌కు పరిమితమైందని ఇప్పుడు 12 గెలుచుకుంటామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీని గల్లీలో కాంగ్రెస్, ఢిల్లీలో బీజేపీ దరి చేరనీయవన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోగానే భారత రాష్ట్ర సమితి కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడం ఒకటైతే వారం రోజుల క్రితం బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. గతంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి లతోపాటు టిఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుందని ప్రకటన చేశారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితులను చూస్తుంటే భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలే అధికార కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంలో ఉండగా బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం నిరాశ నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడే పరిస్థితి ఈ విధంగా ఉంటే పార్లమెంట్ ఎన్నికల దరిదాపుల్లో మరేమి రాజకీయాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

# సిట్రాన్ నుండి షైన్ ఆల్-ఎలక్ట్రిక్ వేరియంట్ విడుదల

చెన్నై - ప్రఖ్యాత ఫ్రెంచ్ వాహన తయారీ సంస్థ సిట్రాన్ ఈసి3 షైన్ ఆల్-ఎలక్ట్రిక్ వేరియంట్‌ను సగర్వంగా ఆవిష్కరించింది. ఇది ఆల్-ఎలక్ట్రిక్ మొబిలిటీని అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి బ్రాండ్ యొక్క తిరుగులేని నిబద్ధతలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఫ్లాగ్‌షిప్ బి-హ్యాచ్‌బ్యాక్, ప్రశంసలు పొందిన ఈసి3 యొక్క పరిణామం, ఎలక్ట్రిక్ డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరిచేటప్పుడు అసాధారణమైన విలువ ప్రతిపాదనను అందిస్తుంది. ఈసి3 షైన్ ఆల్-ఎలక్ట్రిక్ రూ 13,19,800 (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) ప్రారంభ ధరతో ప్రారంభమవుతుంది.

ఈ టాప్-టైర్ వేరియంట్‌లో ఎలక్ట్రికల్‌గా సర్దుబాటు చేయగల ఓఆర్‌విఎంవెనుక పార్కింగ్ కెమెరా, 15-అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్‌లు, ఫ్రంట్ రియర్ స్కిడ్ ప్లేట్లు, రియర్ వైపర్ వాషర్, రియర్ డీఫాగర్ మరియు లెదర్‌తో చుట్టబడిన స్టీరింగ్ వీల్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

సెగ్మెంట్-లీడింగ్ రేంజ్ 320 కిమీ 100% డిసి ఫాస్ట్ ఛార్జ్ సామర్థ్యం మరియు 15 ఏఎంపి హోమ్ ఛార్జింగ్ ఎంపికతో ఈసి3 షైన్ సాంకేతికత మరియు స్థిరత్వం పట్ల ఈసి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

# స్విగ్గి వన్‌తో వి మాక్స్ పోస్ట్‌పెయిడ్ ప్లాన్



ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి , ఇటీవల వినోదం, ఆహారం, ప్రయాణం మరియు మొబైల్ భద్రతలో వి వినియోగదారులకు తమ ప్రాధాన్యత ప్రయోజనాలను ఎంచుకోవడానికి వీలు కల్పించే రీతిలో పరిశ్రమ లో మొట్ట మొదటి సారిగా , 'ఛాయిస్'ను ప్రవేశపెట్టిన తర్వాత, ఇప్పుడు తమ వి మాక్స్ పోస్ట్‌పెయిడ్ పోర్ట్‌ఫోలియోకు ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ 'స్విగ్గి'ని సైతం తమ వినియోగదారులకు ప్రయోజన ఎంపికలలో ఒకటిగా జోడించింది. తమ పోస్ట్‌పెయిడ్ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తూ, వి ఇప్పుడు వి మాక్స్ ఇండివిడ్యుయల్ మరియు వి మాక్స్ ఫ్యామిలీ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు రూ. 2500 కంటే ఎక్కువ విలువైన స్విగ్గీ వన్ మెంబర్‌షిప్‌ను అదనపు ఖర్చు లేకుండా అందిస్తుంది. వి మాక్స్ పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు రూ. 501, రూ. 701, రెడ్ ఎక్స్ ప్లాన్ రూ. 1101 అలాగే వి మాక్స్ ఫ్యామిలీ ప్లాన్ రూ. 1001, మరియు 1151 ప్లాన్‌ల పై విస్తృత శ్రేణి ఎంపికల నుండి అదనపు ప్రయోజనాలలో ఒకటిగా స్విగ్గి వన్ సభ్యత్వాన్ని పొందగలరు.

## 30న బిఎల్‌ఎస్ ఈ -సర్వీసెస్ లిమిటెడ్స్ బ్లిక్ ఇష్యు

BLS Sewa

బిఎల్‌ఎస్ ఈ - సర్వీసెస్ లిమిటెడ్జ నవరి 30, 2024 మంగళవారం నాడు తన ప్రారంభ పబ్లిక్ ఇష్యూ ఆఫ్ ఈక్విటీ షేర్లకు సంబంధించి బిడ్ / ఆఫర్‌ను తెరవాలి. ముఖ విలువ రూ 10 ఉన్న ఈక్విటీ షేర్ల మొత్తం ఇష్యూ పరిమాణం 2,30,30,000 ఈక్విటీ షేర్ల (11,00,000 ఈక్విటీ షేర్ల (ప్రీ-ఐపిఓ ప్లేస్‌మెంట్ మినహా) తాజా ఇష్యూని కలిగి ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ సోమవారం, జనవరి 29, 2024. బిడ్/ఆఫర్ చందా కోసం మంగళవారం, జనవరి 30, 2024న తెరవబడుతుంది మరియు గురువారం, ఫిబ్రవరి 1, 2024న ముగుస్తుంది. ఇష్యూ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ 129 నుండి రూ 135 వరకు నిర్ణయించబడింది. కనిష్టంగా 108 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 108 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ ద్వారా వచ్చే నికర ఆదాయాన్ని కొత్త సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి మరియు దాని ప్రస్తుత ప్లాట్‌ఫారమ్‌లను ఏకీకృతం చేయడానికి దాని సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కంపెనీ ప్రతిపాదిస్తోంది; బిఎస్‌ఎస్ స్టోర్‌లను ఏర్పాటు చేయడం ద్వారా సేంద్రీయ వృద్ధికి నిధులు సమకూర్చడం; సముపార్జనల ద్వారా అకర్బన వృద్ధిని సాధించడం; మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలు పొందొచ్చు

# మళ్లీ నష్టాల్లో మార్కెట్ మొదలు

- సెన్సెక్స్ 221 పాయింట్లు నష్టపోయి 70,148 వద్ద ట్రేడ్
- నిఫ్టీ 50 పాయింట్లు కుంగి 21,188 దగ్గర ట్రేడింగ్




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 221 పాయింట్లు నష్టపోయి 70,148 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 50 పాయింట్లు కుంగి 21,188 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.14 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, విప్రో, టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్, ఐటీసీ, టీసీఎస్, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, పరవ్‌గ్రిడ్, టాటా మోటార్స్, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్, ఎంఅండ్‌ఎం, మారుతీ, పవర్‌గ్రిడ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.అమెరికా మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల్లో స్వల్పంగా పెరిగి 79.59 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపరులు మంగళవారం రూ.3,115.39 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపరులు రూ.214.40 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. టాటా స్టీల్, టెక్ మహీంద్రా, లారస్ ల్యాబ్స్, రెయిన్‌బో చిల్డ్రన్స్ మెడికేర్, సాగర్ సిమెంట్స్, బజాజ్ ఆటో, ఐఓసీ, ఆంధ్రా సిమెంట్, కెనరా బ్యాంక్, టీవీఎస్ మోటార్, డీఎల్‌ఎఫ్, ఐఓబీ, ఇండియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, కంటైనర్ కార్పొరేషన్, దాల్మియా భారత్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్, భారత్ డైనమిక్స్, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సియెట్, జేఎస్‌డబ్ల్యూ హోల్డింగ్స్ త్రైమాసిక ఫలితాలు ప్రకటించనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీల స్టాక్స్‌పై మదుపరులు దృష్టి సారించొచ్చు.

# కొత్త హ్యుందాయ్ క్రెటా సిద్ధమవుతోంది




చెన్నై ...హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తమిళనాడులోని శ్రీపెరంబుదూర్‌లోని అత్యాధునిక ఉత్పత్తి కేంద్రంలో కొత్త హ్యుందాయ్ క్రెటా తయారీకి సంబంధించి తెరవెనుక సంగ్రహావలోకనం విడుదల చేసింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ య చీఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆఫీసర్ . గోపాల కృష్ణన్ మాట్లాడుతూ, హ్యుందాయ్ లో, మా కొత్త కోసం తెలివిగా సురక్షితమైన మొబిలిటీ సొల్యూషన్‌లను అందించడం మా ప్రయత్నం. -వయస్సు కస్టమర్లు. కొత్త హ్యుందాయ్ క్రెటాను నిజమైన చిహ్నంగా మార్చడానికి, మేము హ్యుందాయ్ యొక్క 'సెన్సుయస్ స్పోర్టినెస్' డిజైన్ లాంగ్వేజ్‌ని అధునాతన సాంకేతికతలతో కలిపి 'అల్టిమేట్' సూపర్‌స్టార్ ఎస్‌యువి'ని రూపొందించాము. స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్‌గా, మేము స్మార్ట్ తయారీ మరియు పరిశ్రమ 4.0 అభ్యాసాలు, మా నైపుణ్యం కలిగిన మానవశక్తితో సంపూర్ణ సామరస్యంతో పని చేస్తాయి, వారు కలిసి ఉన్నతమైన కస్టమర్ అనుభవాన్ని అందిస్తారు. కొత్త హ్యుందాయ్ క్రెటా అనేది వినూత్న సాంకేతికత యొక్క పరిపూర్ణ సమ్మేళనం, సురక్షితమైన చలనశీలత అనుభవాలను మరియు పటిష్టమైన సూపర్‌స్ట్రక్చర్‌ను నిర్వచించే విభాగం. కలిగి ఉన్నామన్నారు.

# ఫిన్‌టెక్ ఎన్‌బిఎఫ్‌సి వివిఫైకు...
# యుఎస్ 75 మిలియన్ డాలర్ల నిధులు



హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ ఎన్‌బిఎఫ్‌సి వివిఫై ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, యుఎస్ 75 మిలియన్ డాలర్ల తమ సిరీస్ బి ఫండింగ్ రౌండ్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ ఫండింగ్ డెట్ మరియు ఈక్విటీల కలయికతో ప్రిఫరెన్షియల్ రౌండ్‌గా రూపొందించబడినది. కంపెనీ తమ మూలధనం పటిష్టం చేసుకోవడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని ఇది సూచిస్తుంది. ఆర్థిక సంవత్సరం 2023లో, కంపెనీ రూ. 166 కోట్లు ఆదాయం నివేదించింది. పన్నుల తర్వాత లాభం () రూ. 16 కోట్లు ని అధిగమించింది. ఈ సంవత్సరం దాని ఆదాయాలు దాదావు రెట్టింపు అవుతాయని అంచనా వేస్తుంది మరియు రూ. 3,000 కోట్లు కు పైగా ఋణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. యుఎస్‌ఏలోని స్పెషాలిటీ/ఆల్టర్నేటివ్ ఫైనాన్స్‌లో అగ్రగామి పెట్టుబడిదారు నుండి ఈ క్యాపిటల్ వచ్చింది. సాంకేతికత ఆధారిత ఋణ పరిష్కారాల ద్వారా ఆర్థిక చేర్పును విప్లవాత్మకంగా మార్చడానికి, వివిఫై మిషన్‌ను ముందుకు తీసుకెళ్లడంలో సేకరించిన మూలధనం కీలక పాత్ర పోషించనుంది. ఇది తమ ఉత్పత్తులైన ఫ్లెక్స్ పే మరియు ఫ్లెక్స్ శాలరీ ద్వారా ఆర్థిక సేవలకు దూరంగా వున్న కమ్యూనిటీలకు మరింత మెరుగ్గా ఆర్థిక సేవల విస్తరణకు మద్దతునిస్తుంది.

వివిఫై గత సంవత్సరంలో 5,00,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులకు రూ.1,000 కోట్లకు పైగా ఋణాలను అందించింది. ఈ లబ్ధిదారులలో అధిక శాతం మంది నెలకు రూ.30,000 కంటే తక్కువ సంపాదిస్తున్నారు మరియు భారతదేశం అంతటా టైర్-2 మరియు 3 నగరాల నుండి ఋణాలు తీసుకుంటున్నారు. గమనించాల్సింది ఏమిటంటే, వివిఫై తమ కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుంచి లాభాల్లోనే ఉండడం.

వివిఫై వ్యవస్థాపకులు, అనిల్ పినపాల మరియు శ్రీనాథ్ కొంపెల్ల యుఎస్‌ఏ లో డిజిటల్ లెండింగ్‌లో విజయవంతమైన ముందస్తు నిష్క్రమణతో సహా అపారమైన అనుభవాన్ని తమతో పాటు తీసుకువచ్చి సంస్థ కు బలమైన పునాదిని వేశారు.

ఈ సందర్భంగా అనిల్ పినపాల మాట్లాడుతూ... ఈ ఫండింగ్ రౌండ్ పూర్తయిందని వెల్లడించేందుకు మేము చాలా సంతోషిస్తున్నాం. ఈ నిధులు మా వ్యాపార నమూనా యొక్క శక్తిని ధృవీకరించడమే కాకుండా నిత్యం మారుతున్న మా వినియోగదారుల డైనమిక్ డిమాండ్‌లను సమర్థవంతంగా తీర్చడానికి మమ్మల్ని ముందుంచుతాయి.

మరింత ముందుకు వెళుతున్నప్పుడు, అవసరమైన ప్రతి భారతీయుడికి ఋణ అవకాశాలను విస్తరించాలనుకుంటున్నాము. మేము వారికి రీపేమెంట్ పరంగా సౌలభ్యాన్ని అందిస్తూనే, అనుకూలమైన ఋణ పరిష్కారాలతో తగిన ఆర్థిక స్వేచ్ఛను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ నిధులతో, మేము నూతన శిఖరాలను అధిరోహించే దిశగా దూసుకుపోతున్నాము. రాబోయే 12-18 నెలల్లో మా కస్టమర్ బేస్‌ను మిలియన్ వినియోగదారులకు విస్తరించగలమని ఆశిస్తున్నాము. అన్‌సెక్యూర్డ్ లెండింగ్ సెక్టార్‌లో మెరుగైన క్యాపిటల్ అడిక్వసీల కోసం రెగ్యులేటరీ డిమాండ్‌లు పెరుగుతున్నందున ఈ క్యాపిటల్ సకాలంలో వచ్చింది అని అన్నారు.

కార్యకలాపాలను విస్తరించడం మరియు అంతర్గత సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించడంతో; వివిఫై దాని ప్రస్తుత సిబ్బంది సంఖ్య 800 ను రాబోయే 12-18 నెలల్లో 2000 మందికి పైగా ఉద్యోగులకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కంపెనీ దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలు విస్తరించటంతో పాటుగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని టైర్- , టైర్- నగరాల్లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కమర్షియల్ వెహికల్ ఇండస్ట్రీని డీకార్బనైజింగ్ చేసే బ్ల్యూ ఎనర్జీ



గ్రీన్ ట్రక్కుల తయారీలో అగ్రగామిగా ఉన్న బ్లూ ఎనర్జీ మోటార్స్, దాని ట్రక్కుల సముదాయం 2500 టన్నులకు పైగా విజయవంతంగా నిరోధించబడినందున, ఒక ముఖ్యమైన మైలురాయిని హైలైట్ చేయడం ద్వారా, భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26న అంతర్జాతీయ క్లీన్ ఎనర్జీ దినోత్సవాన్ని జరుపుకుంది. సిఓ2 ఉద్గారాల ప్రారంభం నుండి. ఇది గాలి నుండి ఉద్గారాలను సుమారుగా 30% తగ్గించడం, పరిశుభ్రమైన పర్యావరణం, తగ్గిన కార్బన్ పాదముద్ర మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం స్పష్టమైన సహకారాన్ని సూచించే సాఫల్యం.

భారతదేశంలో, లాజిస్టిక్స్ రంగం మూడవ అత్యధిక సిఓ2 ఉద్గార రంగం, దాదావు 14% ఉద్గారాల వాటాతో ఉంది. లాజిస్టిక్స్‌లో, భారీ ట్రక్కింగ్ మొత్తం సిఓ2 ఉద్గారాలలో 45%కి దోహదం చేస్తుంది. ఈ సవాలును పరిష్కరించడానికి, జీరో-ఎమిషన్ ట్రక్కులు కనీసం 2.8-3.8 గిగాటన్‌ల 2 ఉద్గారాలను ఇప్పటి నుండి 2050 వరకు తగ్గించగలవు. ఈ ఆలోచనతో సమలేఖనం చేయబడి, డీకార్బనైజేషన్‌కు బ్లూ ఎనర్జీ మోటార్స్ నిబద్ధత ఏర్పడింది. గణనీయమైన ప్రభావం, ఒక సంవత్సరంలో 100,000 చెట్ల ద్వారా సిఓ2 శోషణ యొక్క సానుకూల పర్యావరణ ప్రభావానికి సమానం.

బ్లూ ఎనర్జీ మోటార్స్ సిఈఓఅనిరుధ్ భువల్కా మాట్లాడుతూ, మా ఎల్‌ఎన్‌జి ట్రక్ ఫ్లీట్ ద్వారా 2500 టన్నులసిఓ 2 ఉద్గార తగ్గింపును అధిగమించడం పరిశ్రమను డీకార్బనైజ్ చేయడం మరియు భారతదేశ స్థిరత్వ లక్ష్యాలకు దోహదపడే మా నిబద్ధతను నొక్కి చెప్పే ఒక మైలురాయి. ఈ గణతంత్ర దినోత్సవం, మనం అంతర్జాతీయ క్లీన్ ఎనర్జీ దినోత్సవాన్ని స్వీకరిస్తున్నప్పుడు, మన ప్రయాణం హరిత పరివర్తనకు ప్రతీక, ఇది మన దేశం మరియు గ్రహం కోసం పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తు వైపు ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. మన పర్యావరణం కోసం సుస్థిరత లక్ష్యాన్ని సాధించడానికి సమిష్టిగా పని చేయడానికి మేము దీనిని ఒక అవకాశంగా తీసుకుంటాము. ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా, రాబోయే 5 సంవత్సరాలలో 1 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ సిఓ2 ఉద్గారాలను నిరోధించడం ద్వారా పరిశ్రమకు పరివర్తనాత్మక ఉదాహరణను సెట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# ఎవాల్యూటిస్ ఇంప్లాంట్‌లతో రివర్స్ షోల్డర్ ఆర్థ్రోప్లాస్టీ



హైదరాబాద్, ఎడమ భుజంలో నిరంతర నొప్పి మరియు వాపుతో బాధపడుతున్న 62 ఏళ్ల మహిళకి ట్రాన్స్‌ఫార్మేటివ్ రివర్స్ షోల్డర్ ఆర్థ్రోప్లాస్టీ విధానం తో విజయవంతంగా శస్త్ర చికిత్సను హైదరాబాద్‌లోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహించింది. భారతదేశంలో ఎక్కువగా కనిపిస్తోన్న ఆస్టియో ఆర్థరైటిస్ సమస్యతో రోగి ఎడమ భుజం లో నొప్పి తో బాధపడుతున్నారని ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ వాసుదేవ జువ్వాడి నిర్ధారించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా దాదావు 9% మంది పురుషులు మరియు 18% మంది మహిళలు ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. భారతదేశంలో మిలియన్ల మందిని ప్రభావితం చేసే కీళ్ల వ్యాధి, ఆస్టియో ఆర్థరైటిస్. సీనియర్ సిటిజన్స్ తో పాటుగా జీవనశైలి మార్పులు సహా వివిధ కారణాల వల్ల కేసుల పెరుగుదల కనిపిస్తుంది. ఇది వృద్ధులలో వైకల్యానికి ప్రధాన కారణాలలో ఒకటిగా మారింది మరియు వారి జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

డాక్టర్ వాసుదేవ జువ్వాడి రోగనిర్ధారణపై వ్యాఖ్యానిస్తూ, ఆస్టియో ఆర్థరైటిస్ అనేది బలహీనపరిచే పరిస్థితి, ఇది నడక మరియు రోజువారీ కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఈ కేసు లో, రోగి యొక్క నిరంతర నొప్పి, భుజం కీలు క్షీణతను సూచిస్తుంది, ఆమె బాధను తగ్గించడానికి సమగ్ర చికిత్సా విధానం అవసరమైంది. సంక్లిష్టమైన భుజం పరిస్థితుల వల్ల ఎదురయ్యే సవాళ్లను తగ్గించడానికి అవసరమైన నిర్దిష్ట రూపకల్పన మరియు కార్యాచరణ కోసం మేము రివర్స్ షోల్డర్ ఆర్థ్రోప్లాస్టీని ఎంచుకున్నాము.ఈ ప్రక్రియ నొప్పిని తగ్గించడం, మొబిలిటీ ని మెరుగుపరచడం మరియు ప్రభావిత భుజ పనితీరును పునరుద్ధరించడం, ప్రత్యేకించి సాంప్రదాయ చికిత్సలు మెరుగైన ఫలితాలు ఇవ్వని సందర్భాలలో ఇది మెరుగైన ఫలితాలను అందిస్తుంది అని అన్నారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.03.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 30.06.2023 and MSGB, SME Suvarna & EMI due up to 31.12.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 09.02.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**JAGTIAL DISTRICT - JAGTIAL-YAWAR ROAD:** F15737, F15949, F16040, F16096, F16141, F16215, F16238, F16263, F16272, F16282, F16297, F16305, F16311, F16318, F16321, F16333, F16362, F16390, F16408, F16426, F16441, F16450, F16459, F16464, F16467, F16486, F16487, F16490, F16500, F16512, F16515, F16516, F16523, F16534, F16541, F16605, F16606, F16614, F16616, F16628, F16649, F16657, F16663, F16674, F16717, F16726, F16731, F16751, F16755, F16766, F16771, F16780, F16786, F16830, F16837, F16847, F16848, F16860, F16863, F16870, F16872, F16884, F16889, F16891, F16892, F16894, F16896, F16898, F16907, F16908, F16912, F16914, F16915, F16940, F16941, F16956, F16958, F16960, F16963, F16972, F16978, F16998, F17001, F17003, F17005, F17012, F17013, F17015, F17018, F17019, F17026, F17034, F17035, F17036, F17041, F17042, F17051, F17056, F17063, F17074, F17077, F17081, F17085, F17086, F17094, F17096, F17109, F17118, F17119, F17124, F17130, F17143, F17152, F17158, F17163, F17165, F17166, F17168, F17169, F17174, F17181, F17182, F17184, F17189, F17191, F17193, F17194, F17198, F17201, F17203, F17209, F17219, F17223, F17226, F17229, F17230, F17255, F17263, F17267, F17277, F17278, F17281, F17283, F17286, F17289, F17291, F17296, F17297, F17300, F17302, F17305, F17309, F17318, F17321, F17328, F17334, F17339, F17340, F17341, F17342, F17345, F17348, F17349, F17352, F17365, F17366, F17368, F17375, F17376, F17377, F17381, F17384, F17385, F17389, F17390, F17392, F17394, F17395, F17396, F17404, F17406, F17408, F17414, F17418, F17425, F17426, F17448, F17449, F17450, F17451, F17458, F17459, F17461, F17470, F17473, F17474, F17482, F17484, F17485, F17488, F17489, F17490, F17492, F17494, F17495, F17499. **JAGTIAL:** F25884, F25927, F26169, F26468, F26480, F26510, F26533, F26540, F26541, F26547, F26561, F26580, F26592, F26599, F26644, F26651, F26679, F26688, F26707, F26727, F26739, F26742, F26752, F26758, F26770, F26771, F26790, F26792, F26795, F26812, F26840, F26849, F26875, F26878, F26890, F26905, F26932, F26953, F26961, F26982, F26985, F26990, F26997, F26998, F27021, F27029, F27047, F27049, F27074, F27091, F27131, F27142, F27152, F27205, F27233, F27253, F27267, F27280, F27298, F27303, F27322, F27333, F27383, F27416, F27419, F27435, F27444, F27453, F27460, F27464, F27467, F27477, F27478, F27488, F27510, F27514, F27518, F27519, F27520, F27521, F27524, F27528, F27544, F27555, F27557, F27558, F27560, F27569, F27572, F27588, F27612, F27613, F27615, F27619, F27625, F27626, F27630, F27645, F27646, F27655, F27659, F27661, F27662, F27670, F27671, [illegible]

F25191, F25196, F25202, F25209, F25210, F25214, F25224, F25225, F25229, F25235, F25236, F25238, F25239, F25259, F25264, F25277, F25279, F25280, F25281, F25283, F25284, F25297, F25299, F25300, F25303, F25305, F25306, F25311, F25319, F25320, F25325, F25329, F25330, F25341, F25342, F25343, F25348, F25354, F25355, F25357, F25358, F25360, F25369, F25380, F25386, F25389, F25392, F25396, F25403, F25409, F25416, F25419, F25425, F25427, F25429, F25437, F25438, F25442, F25446, F25447, F25452, F25455, F25456, F25458, F25462, F25463, F25478, F25486, F25491, F25495, F25501, F25502, F25504, F25505, F25508, F25512, F25514, F25515, F25521, F25534, F25544, F25548, F25553, F25568, F25569, F25572, F25582, F25583, F25584, F25587, F25588, F25591, F25597, F25599, F25604, F25608, F25614, F25622, F25634, F25651, F25656, F25667, F25669, F25678, F25681, F25682, F25686, F25691, F25697, F25699, F25706, F25709, F25714, F25715, F25723, F25727, F25728, F25732, F25734, F25738, F25744, F25746, F25748, F25753, F25756, F25760, F25764, F25771, F25774, F25781, F25788, F25789, F25790, F25795, F25796, F25801, F25802, F25814, F25816, F25823, F25829, F25832, F25835, F25845, F25847, F25850, F25860, F25866, F25867, F25873, F25879, F25890, F25891, F25892, F25893, F25907, F25912, F25971, F25973, F25977, F25978, F25979, F25982, F25983, F25984, F25985, F25986, F25987, F25988, F25990, F25991, F25993, F25994, F25997, F25998, F26001, F26002, F26003, F26004, F26005, F26006, F26007, F26008, F26010, F26014, F26015, F26019, F26020, F26029, F26031, F26032, F26033, F26034, F26037, F26041, F26042, F26043, F26044, F26045, F26046, F26050, F26051, F26052, F26053, F26058, F26064, F26065, F26066, F26067, F26068, F26069, F26070, F26071, F26074, F26075, F26077, F26080, F26082, F26083, F26084, F26087, F26088, F26089, F26090, F26091, SEPT#174/T2-MG, SEPT#675-MG.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 20.02.2024 ఉ.10.00 గం.లకు **MANCHERIAL-MAIN ROAD:** Muthoot FinCorp Ltd., Ground Floor, 8-494, Main Road, Beside Central Bank, Mancherial, Telangana - 504208. **KORUTLA:** Muthoot FinCorp Ltd., First Floor, Mamatha Complex, 2-6-295, Kallur Road, Chowrasta, Beside Union Bank, Korutla, Telangana - 505326. **SIDDIPET:** Muthoot FinCorp Ltd., First Floor, Renuka Chamber, 32882, Medak Road, Opposite Raithu Bazar, Siddipet, Telangana - 502103. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
గురువారం
25 జనవరి 2024


## ఆర్ఆర్ఆర్ భూ సేకరణపై సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్‌హెచ్ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇవే అంశాలకు సంబంధించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. అప్పటి ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించాల్సి ఉంది. ఫస్ట్ ఫేజ్ కింద 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి హోదా ప్రకటించింది. 70 శాతానికి పైగా భూ సేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని గతంలో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. యుటిలిటీస్ (రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో అడ్డంగా వచ్చే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, టెలికం లైన్లను తొలగించడం) తరలింపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. రహదారి నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసింది. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. యుటిలిటీస్ తరలింపు వ్యయం భరించడం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లేఖ పంపించింది. దీంతో భూ సేకరణ ప్రక్రియ నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో భూ సేకరణ అంశంపై కదలిక వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు.



## లోక్‌సభ ఎన్నికల్లో...
# ఇక ఒంటరిగానే

### కాంగ్రెస్‌కు షాకిచ్చిన దీదీ

- పశ్చిమ బెంగాల్‌లో సర్దుబాట్లు ఉండవన్న సిఎం మమత
- కేవలం రెండింటిని మాత్రమే కాంగ్రెస్‌కు ఇస్తామని ప్రకటన
- ససేమిరా అంటూ 12 స్థానాలివ్వాలని హస్తం పార్టీ పట్టు



కోల్‌కతా: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బెంగాల్‌లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని తెలిపారు. ఫలితాల తర్వాతే పొత్తుపై తుది నిర్ణయం తీసుకుంటామని దీదీ వెల్లడించారు. బెంగాల్ వరకు సీట్ల పంపకం విషయంలో మా పార్టీ కాంగ్రెస్‌తో టచ్‌లో లేదు. ఈ అంశంపై మేం ఇప్పటివరకు ఆ పార్టీలో ఎవరితోనూ మాట్లాడలేదు. మా రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో మేం ఒంటరిగా పోటీ చేస్తాం. ఎన్నికల తర్వాత అఖిల భారతస్థాయిలో నిర్ణయం తీసుకుంటాం అని మమత స్పష్టం చేశారు.

బెంగాల్‌లోని మొత్తం 42 లోక్‌సభ స్థానాల్లో కేవలం రెండింటిని మాత్రమే కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు తృణమూల్ ముందుకు వచ్చిందని సమాచారం. కానీ కాంగ్రెస్ మాత్రం 10 నుంచి 12 సీట్లు డిమాండ్ చేసిందని తెలిసింది. మమత ఇందుకు అంగీకరించని నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌధరి ఆమెపై విమర్శలు చేశారు. ఆమె అవకాశవాదని, సొంత బలంతో పోటీ చేయడం ఎలాగో కాంగ్రెస్‌కు తెలుసని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల మధ్యే బెంగాల్ సీఎం నుంచి తాజా ప్రకటన వెలువడింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో కాంగ్రెస్ 4 స్థానాలు గెలుచుకోగా.. 2019లో ఆ సంఖ్య రెండుకు పడిపోయింది. ఈ ప్రదర్శన కూడా ఆ పార్టీతో పొత్తుకు టీఎంసీ అనాసక్తికి కారణమని విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతోన్న భారత్ జోడో న్యాయ యాత్రపైనా మమత విమర్శలు చేశారు. గురువారం ఈ యాత్ర బెంగాల్‌లోకి ప్రవేశించనుంది. వారు మా రాష్ట్రానికి వస్తున్నారు. దాని గురించి నాకు సమాచారం ఇవ్వాలన్న మర్యాద వారికి లేదు అని ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బెంగాల్‌లోకి ప్రవేశించిన తర్వాత ఈ యాత్రలో తమ పార్టీ పాల్గొనకపోవచ్చని టీఎంసీ నేత ఒకరు వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి మాకు అధికారిక ఆహ్వానం అందలేదు. ఒకవేళ అందినా.. మేం అందులో పాల్గొనకపోవచ్చు అని తెలిపారు.

### స్పందించిన కాంగ్రెస్..

భాజపాను ఓడిస్తామని, అందుకోసం ఏమైనా చేస్తామని మమత బెనర్జీ చెప్పారు. మమతాజీ, తృణమూల్ పార్టీ.. ఇండియా కూటమికి బలమైన పిల్లర్ అని రాహుల్ స్పష్టంగా చెప్పారు. ఆమె లేకుండా ఇండియా కూటమిని ఊహించుకోలేం. అలాగే భారత్ జోడో న్యాయ యాత్రలో చేరాల్సిందిగా కూటమికి చెందిన అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు పలుమార్లు ప్రకటించారు అని కాంగ్రెస్ వెల్లడించింది. భాజపాను ఓడించాలనే లక్ష్యంతో గత ఏడాది విపక్ష ఇండియా కూటమి ఏర్పడింది. కానీ ఈ ప్రకటనలతో విపక్ష పార్టీల మధ్య లుకలుకలు బయటపడుతున్నాయి.

బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలికి

## అభినందనల వెల్లువ

శిల్పారెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయం : చెన్నమనేని స్రవంతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ శిల్పారెడ్డికి పలువురు ప్రధాన భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాళ్ళు అభినందనలు తెలిపారు. బుధవారం మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ఆధ్వర్యంలో బిజెపి మహిళా మోర్చా సీనియర్ నాయకురాళ్ళు జయశ్రీ, లక్ష్మి లతోపాటు పలువురు రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ శిల్పారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా చిన్నమనేని స్రవంతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానం లభిస్తుంది అన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఉన్న డాక్టర్ శిల్పారెడ్డి భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే మహిళా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడిన చరిత్ర ఉందని అందుకే శిల్పారెడ్డికి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఇవ్వడం జరిగిందన్నారు. శిల్పారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మహిళా సమాజానికి ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందన్నారు.



## రాహుల్ భద్రతపై...
# భయాందోళనలు

### రాహుల్ భద్రతపై భయాందోళనలు...

- అసోం పర్యటనలో భారత్ జోడో న్యాయ్ యాత్ర
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పర్యటనలో భద్రతా లోపాలు
- యాత్ర ను అడ్డుకునే ప్రయత్నంలో బిజెపి శ్రేణులు
- పలు చోట్ల అవాంఛనీయ సంఘటనలు జరిగే ఆస్కారం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే లేఖ

న్యూఢిల్లీ: 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' అసోం పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కి ఎదరవుతున్న భద్రతా లోపాలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చొరవ తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ను ఖర్గే కోరారు. ఈ మేరకు అమిత్‌షాకు ఆయన ఒక లేఖ రాశారు. రాహుల్ యాత్ర సందర్భంగా అసోంలో చోటుచేసుకుంటున్న వరుస సంఘటనలు ఆయన భద్రతపై భయాలకు కారణమవుతున్నాయని, ముఖ్యంగా జనవరి 22న జరిగిన ఘటన భద్రతా పరమైన ఆందోళనలను మరింత పెంచుతోందని అన్నారు.

"జనవరి 22వ తేదీన నాగావ్ జిల్లాలో బీజేపీ కార్యకర్తలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డుకుని ఆయనకు అత్యంత సమీపంగా వచ్చారు. ఇది భద్రతా రాహిత్యానికి సంబంధించిన తీవ్రమైన పరిస్థితి" అని ఖర్గే ఆ లేఖలో పేర్కొన్నారు. అసోం పోలీసులు మౌన ప్రేక్షకుల్లా చూస్తుండిపోవడం, కొన్నిసార్లు బీజేపీ కార్యకర్తలు రాహుల్ కాన్వాయ్ దగ్గరవరకూ వెళ్లేందుకు మార్గం సుగమం చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాహుల్ గాంధీ చుట్టూ ఉన్న భద్రతా వలయాన్ని దాటి వెళ్లడం వల్ల ఆయనకు, ఆయన భద్రతా టీమ్‌కు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. భద్రతా వైఫల్యాలకు సంబంధించి తగిన సాక్ష్యాలు ఉన్నప్పటికీ ఎలాంటి అరెస్టులు జరగలేదని, పలు ఘటనల్లో కనీసం విచారణ కూడా జరగడం లేదని ఖర్గే ఆవేదన వ్యక్తం చేసారు. రిస్క్ ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో రాహుల్, ఆయన టీమ్‌పై ఎలాంటి భౌతిక దాడులు జరక్కుండా యాత్ర సజావుగా ముందుకు సాగేందుకు చొరవ తీసుకోవాలని అమిత్‌షాను ఆ లేఖలో ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా చర్యలు తీసుకునేలా అసోం సీఎంకు, డీజీపీకి తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# ఇక యుద్ధమే..!

### బీసీ బిల్లుకై బీసీలంతా ఏకం కావాలని పిలుపు

- అగ్రకుల వ్యవస్థపై తిరుగుబాటు చేయాలి
- దేశంలో కనిపించని దోపిడీ జరుగుతోంది
- రాజ్యాధికారంలో మా వాటా మాక్కావాలి
- చట్ట సభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలి
- ఫిబ్రవరి 5, 6 తేదీల్లో ఢిల్లీలో భారీ ఎత్తున ధర్నాలు చేస్తాం
- జాతీయ బీసీ యువజన సంఘం సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేత వీహెచ్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః దేశంలో అగ్రకుల వ్యవస్థను రూపుమాపేందుకు, బీసీల యుద్ధం మొదలయ్యిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ వ్యవస్థలో కనిపించని దోపిడీ జరుగుతోందని, రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమయ్యిందన్నారు. బుధవారం హైదరాబాద్ లో ఆర్ కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వీ హనుమంత రావు, బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరుల సమక్షంలో గవ్వల భరత్ కుమార్ జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.... యువ నాయకుడు భరత్ కుమార్ కు శుభాకాంక్షలు చెప్పారు. బీసీల అభ్యున్నతికి విశేషంగా కృషి చేయాలని భరత్ కు మార్గనిర్దేశం చేశారు. అన్ని రాష్ట్రాల్లో కంటే తెలంగాణలో బీసీ ఉద్యమం బలంగా ఉందని, అందుకే బీజేపీ పార్టీ తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిందని, కాంగ్రెస్ పార్టీ బీసీ జనగణన చేస్తామని ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడే తీరు బీసీల విశ్వాసాన్ని చూరగొంటున్నదని, రాహుల్ గాంధీకి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. అన్ని రంగాల్లో బీసీల వాటా బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము ఉద్యమాలు చేయడం వల్లనే దేశంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వేలాది బీసీ హాస్టళ్లు ఏర్పాటయ్యాయని, అనేక మందికి స్కాలర్ షిప్ లు అందుతున్నాయని వివరించారు. ఉద్యమిస్తేనే ప్రభుత్వాలు దిగొస్తాయని, ప్రజాస్వామికంగా పోరాటం చేసి బీసీ రిజర్వేషన్ చట్టాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా ఉండాలని, బీసీలకు రాజ్యాధికారం వస్తే ఆర్థికంగా కూడా ఎదుగుతారని, కాబట్టి ఓటు విలువ తెలుసుకోవాలని తెలిపారు. ఓటు మన కులాలకు వేసుకున్న రోజే బహుజనులు బాగుపడుతారని చెప్పారు. బీసీల రాజ్యం వస్తే సంపద పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు-వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనదని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ బీసీ కులగణన, పార్లమెంటులో బీసీ బిల్లు పెడతామని ప్రకటిస్తుందో ఆ పార్టీకే బీసీలు మద్దతు ఇస్తారని వెల్లడించారు. వి. హనుమంత్ రావు మాట్లాడుతూ కేంద్రంలో గత కాంగ్రెస్ పాలనలో బీసీ లకు అనేక హక్కులు సాధించి పెట్టిందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చట్టసభలలో బీసీలకు 56% రిజర్వేషన్లుకై పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టి, రేజర్వేషన్లు అమలు చేస్తామని అన్నారు. గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమించిన సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు రాజేందర్జ, నార్దన్, సుధాకర్, లాల్ కృష్ణ, అంజి, నందు కిశోరె, జయంతి గౌడ్, కరుణశ్రీ, వెంకన్న, కృష్ణ యాదవ్, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న భారత్ బంద్

- రైతు సంఘాల పిలుపు
- రైతుల సమస్యల పరిష్కారం కోసం డిమాండ్

నోయిడా: పంటలకు కనీస మద్దతు ధర హామీ కల్పించే చట్టం అమలుతో పాటు దేశంలోని పలు సమస్యల పరిష్కారం కోసం బంద్ పాటించాలని రైతు సంఘాలు తీర్మానించాయి. ఈ మేరకు ఫిబ్రవరి 16న భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. దీనికి వ్యాపార వర్గాలతో పాటు రవాణా సంఘాలు, ప్రజలు మద్దతు తెలపాలని భారతీయ కిసాన్ యూనియన్ జాతీయ ప్రతినిధి రాకేశ్ టికాయత్ కోరారు. దేశంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16వ తేదీన భారత్ బంద్ పాటించాలని తీర్మానించాం. ఇందులో దేశంలోని అన్ని రైతు సంఘాలు పాల్గొంటాయి. దేశవ్యాప్తంగా రైతులు పనులకు వెళ్లకుండా వ్యవసాయ సమ్మె పాటించాలి. ఈ బంద్‌కు వ్యాపార వర్గాలు దుకాణాలు మూసి మద్దతు తెలపాలని కోరుతున్నాం. పంటకు మద్దతు ధర కల్పించే చట్టం అమలు, నిరుద్యోగం, అగ్నివీర్ పథకం వంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి అన్ని వర్గాలు కలిసి రావాలి. ఈ సమ్మె ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశాన్ని పంపాలి అని టికాయత్ తెలిపారు.

## కుప్పకూలిన రష్యా సైనిక విమానం


- ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు సహా 74 మంది మృతి
- యుద్ధ ఖైదీలతో వెళ్తుండగా దుర్ఘటన



మాస్కో: ఉక్రెయిన్ సరిహద్దుల్లో రష్యా విమానం కుప్పకూలింది. అందులో ప్రయాణిస్తున్న మొత్తం 74 మంది దుర్మరణం చెందారు. ఈ సైనిక రవాణా విమానం లో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు, తొమ్మిది మంది సిబ్బంది ఉన్నారని రష్యా వెల్లడించింది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గొరాడ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనికి గల కారణాలను గుర్తించేందుకు స్పెషల్ మిలిటరీ కమిషన్ ఘటనా స్థలానికి బయలుదేరింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ప్రమాదానికి ముందు విమానం అదుపుతప్పి వేగంగా కిందికి పడిపోతున్నట్లు కనిపిస్తోంది. తర్వాత ఇది నివాసప్రాంతాల వద్ద నేలను తాకింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఖైదీల మార్పిడిలో భాగంగా ఉక్రెయిన్ ఖైదీలను బెల్గొరాడ్ ప్రాంతానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని రష్యా అధికారులు తెలిపారు. ఆ విమానాన్ని తమ రక్షణబలగాలు కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌లోని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అందులో రష్యా క్షిపణులను తరలిస్తోందని, యుద్ధ ఖైదీలను కాదని పేర్కొన్నాయి. కానీ రష్యా మాత్రం అందులో ఉన్నది యుద్ధ ఖైదీలేనని చెప్తోంది. దీనిపై రష్యా పార్లమెంట్ స్పీకర్ మాట్లాడుతూ.. సొంత సైనికులు వెళ్తున్న విమానాన్ని వారు కూల్చివేశారు. మానవతా మిషన్‌లో భాగమైన మా పైలట్లు దానిలో ఉన్నారు అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇక ఈ సైనిక రవాణా విమానం(-76)లో బలగాలు, సరకులు, సైనిక సాధనాలను తరలించే వీలుంది. ఈతరహా విమానాలు భారత వైమానిక దళంలో కూడా సేవలు అందిస్తున్నాయి.

# మేము పార్టీ మారట్లే..!

- ప్రొటోకాల్, అభివృద్ధి కోసమే సీఎంను కలిశాం
- తప్పుడు ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సునీత, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాణిక్‌రావు






తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః మెదక్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు మంగళవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి కలవడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేలు పార్టీ మారబోతున్నారంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని నలుగురు ఎమ్మెల్యేలు ఖండించారు. ప్రొటోకాల్ కోసం, తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసమే సీఎం రేవంత్‌ని కలిసినట్టు వివరణ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా మీడియా సమావేశంలో వెల్లడించారు. తమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంతో పూర్తి విశ్వాసంతో పని చేయడానికి సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ గడ్డ అని, ఆ నమ్మకంతోనే 10 స్థానాల్లో 7 చోట్ల బీఆర్ఎస్‌ను గెలిపించారని ఆమె అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని ఆమె అన్నారు. రాజకీయ వివరణ ఇవ్వడంలేదు. మాపై పార్టీకి నమ్మకం. మాకు కూడా పార్టీపై నమ్మకం, గౌరవం ఉన్నాయి అని సునీతా లక్ష్మా రెడ్డి తెలిపారు. ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నాను. ఎవరికీ వివరణ ఇవ్వడానికి రాలేదు. ప్రజల్లో ఒక గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే మా నాయకులు, కార్యకర్తలు ఎవరూ ఎలాంటి గందరగోళానికి గురికావొద్దు. దురుద్దేశంతో లేనిపోని మాటలు చెప్తున్నారు. అప్రతిష్ఠపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారు. సీఎం గారితో నిన్న ప్రొటోకాల్, మాకు ఎస్కార్ట్, పైలెటింగ్ ఇవ్వడంలేదని చెప్పాం. అదేవిధంగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాల గురించి సీఎంతో మాట్లాడాం అని సునితా లక్ష్మారెడ్డి తెలిపారు. చేస్తున్నారని ఆమె ఖండించారు. మా పార్టీ నాయకత్వానికి మా మీద ఎలాంటి అపనమ్మకం లేదు. కానీ గందరగోళం సృష్టించాలనే ప్రయత్నంతో ఈ ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధిష్ఠానానికి నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వబోతున్నారని వార్తలు వస్తున్నాయి. అలాంటిదేమీ లేదు. ఎవరికీ



# విజయపథంలో ఆడుదాం ఆంధ్ర

● పేదింటి క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడలకు తీసుకువెళ్లాలనే ● ఆడుదాం ఆంధ్ర బహుమతి ప్రదానోత్సవంలో మంత్రి కారుమూరి నాగేశ్వర రావు

తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : పేదింటి బిడ్డలను జాతీయ స్థాయి క్రీడాకారులుగా మలిచేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలులో బుధవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు ముగిసిన సందర్భంగా విజేతలైన క్రీడాకారులకు మంత్రి కారుమూరి చేతులమీదుగా బహుతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 క్రీడా పోటీల్లో రూ.120 కోట్లు బడ్జెట్ తో ఏకకాలంలోనే సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందచేసే విధంగా ఆడుదాం ఆంధ్రను రూపకల్పన చేయడం శుభ పరిణామమన్నారు. ఈ రకమైన క్రీడా పోటీల ద్వారా మట్టిలో మాణిక్యాలుగా క్రీడాకారులు బయటకు వస్తారని అన్నారు. ఈ పోటీలను చూస్తుంటే ఇంతమంది క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారా అనే విధంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించిన తణుకు నియోజకవర్గ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులను మంత్రి కారుమూరిఅభినందించారు.



# బీజేపీతో వైసీపీది కంటికి కనిపించని పొత్తు



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం బీజేపీతో ములాఖత్ అయ్యాయని ఆరోపించారు. విశాఖలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీతో వైసీపీ కంట కి కనిపించని పొత్తు పెట్టుకుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక దానిపై పోరాటమే లేదు. విశాఖకు ఏం చేశారు? రైల్వే జోన్ కూడా ఇవ్వలేదు.

గంగవరం పోర్టులో రాష్ట్ర వాటాను అప్పనంగా ఇచ్చేశారు. విశాఖ ఉక్కు కార్మాగారానికి తూట్లు పొడుస్తున్నారు. స్టీల్ప్లాంట్ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వీర్యం చేశాయి. ఇప్పుడున్న ప్రభుత్వం పోవాలి..కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు.

## కోడికత్తి కేసులో శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

# పేదల వైద్యానికి పెద్ద పీట

● ఇప్పటికే ఆరోగ్యశ్రీ సాయాన్ని పెంచాం
● వైద్య శాఖకు బడ్జెట్‌లో ప్రాధన్యత ఇస్తాం
● ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం
● వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ● ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ డాక్టర్లకు సరైన సమయంలో జీతాలు ఇవ్వాలి
● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్నదని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు బుధవారం డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలకు సంబంధించిన బడ్జెట్ అంచనాల రూపకల్పనపై సమావేశం ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా హాజరయ్యారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖలో చేపడుతున్న కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ పనితీరు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో అమలు చేస్తున్న పథకాల గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించినట్టుగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆరోగ్య శ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్రం లోని పేద, సామన్య, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందటానికి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు బడ్జెట్లో అత్యధిక ప్రాధన్యత ఇస్తుందని చెప్పారు.

అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్య శ్రీ అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా మాట్లాడుతూ, రాష్ట్రంలో వరంగల్లో ప్రస్తుతం ఒక్కటే సైన్స్ సెంటర్ ఉన్నదని మరో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు వచ్చినటువంటి ప్రతిపాదనలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఆసుపత్రుల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరగా ఆయన అంగీకరించారు. వైద్య ఆరోగ్య శాఖకు ప్రతి నెల బడ్జెట్ నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరి వాణి ప్రసాద్, హెల్త్ సెక్రటరి క్రిస్టీనా, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరి హరిత, డిప్యూటి సీఎం సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవే నాకు చివరి ఎన్నికలు

● ఆ తర్వాత మా అబ్బాయి పోటీ చేస్తాడు: బాలినేని ● ఒంగోలు నియోజకవర్గ పరిధిలో పేదల ఇళ్ల స్థలాలకు నిధుల మంజూరు ● తాడేపల్లి నుంచి తిరిగొచ్చిన బాలినేనికి ఒంగోలులో ఘనస్వాగతం ● సీఎం చేతుల మీదుగా పేదలకు పట్టాలు పంపిణీ చేస్తామన్న బాలినేని



ఒంగోలు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పేదల ఇంటి స్థలాలకు నిధులు మంజూరు చేయించుకుని తాడేపల్లి నుంచి తిరిగొచ్చిన వైసీపీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలినేని ప్రసంగించారు. పేదలకు ఇంటి స్థలాల కోసం ఎన్ అగ్రహారం, వెంగముక్కలపాలెం ప్రాంతాల్లో భూసేకరణ చేస్తున్నామని, దీనికోసం ప్రభుత్వం నుంచి గతంలో రూ.30 కోట్లు మంజూరయ్యాయని, తాజాగా ప్రభుత్వం మరో రూ.180 కోట్లు విడుదల చేసిందని వెల్లడించారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపు పాతిక వేల మంది పేదలకు సీఎం జగన్ చేతుల మీదుగా పట్టాలు అందజేస్తామని బాలినేని చెప్పారు. తనకు ఇవే చివరి ఎన్నికలు అని బాలినేని స్పష్టం చేశారు. ఆ తర్వాత తన కుమారుడు (ప్రణీత్ రెడ్డి) ఎన్నికల బరిలో దిగుతాడని వెల్లడించారు. అటు, ఒంగోలు ఎంపీ టికెట్ విషయంలో చర్చలు జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం ఒంగోలు ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉన్నారు. ఆయనకు ఈసారి వైసీపీ టికెట్ లభించకపోవచ్చని ప్రచారం జరుగుతోంది.



# జన నాయక్ కర్పూరి ఠాకూర్ బహుజనుల ఆణిముత్యం

● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ ● బీసీ అట్టడుగు స్థాయిలో ఉన్న నాయి బ్రాహ్మణ కుల కర్పూరి ఠాకూర్ ఎదుగుదల సమాజానికి ఆదర్శనీయం ● భారతరత్న ఇచ్చి గౌరవించడం ప్రధాని మోడీ గొప్పతనం ● మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు నాగ పరిమళ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతరత్న ఇచ్చి గౌరవించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది అని అన్నారు. సామాన్య బీసీ కులంలో వుట్టిన వ్యక్తికి భారతరత్న పురస్కారం దక్కడం గొప్ప విషయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బీహార్ మాజీ సీఎం, జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ శత జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. కర్పూరీ ఠాకూర్కు భారతరత్న ప్రకటించడం బీసీలకు అత్యంత గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నామని చెప్పారు. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా కర్పూరీ ఠాకూర్ గారు కృషి చేశారని ఆయన కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. జన్ నాయక్ కర్పూరీ ఠాకూర్ శత జయంతి నాడు ఆ మహానుభావుడిని భారత్ రత్నతో గౌరవించడం బీసీలను గౌరవించడమేనన్నారు. సామాన్య బీసీ కులంలో వుట్టిన వ్యక్తికి భారతరత్న పురస్కారం దక్కడం గొప్ప విషయం కాదని అన్నారు. కర్పూరీ ఠాకూర్ కు భారతరత్న ప్రకటించడం బీసీలకు అత్యంత గౌరవం కల్పించారు. భారతరత్న అవార్డు ప్రకటన తర్వాత కర్పూరీ ఠాకూర్ గారి కుమారుడు రామనాథ్ ఠాకూర్ గారు స్వయంగా ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీసీలకు పెద్ద పీట వేస్తున్నారనడానికి ఈ పురస్కారమే ప్రత్యక్ష నిదర్శనం. ప్రముఖ సోషలిస్ట్ నాయకుడు... బీహార్ మాజీ ముఖ్యమంత్రిగా రెండు పర్యాయలుగా కొనసాగిన నాయకుడు అత్యంత వెనుకబడిన వర్గాల వారికి గొంతుక కర్పూరీ ఠాకూర్ గారు. బీహార్లోని సమస్తిపూర్ జిల్లాలోని పితౌంఝియా గ్రామంలో 24 జనవరి 1924లో గోకుల్ ఠాకూర్ జన్మించారు.

కులాధిపత్యం లేని సమాజం నిర్మిం చడం కోసం సైద్ధాంతిక యుద్ధం జనసముద్రంతో కలిసి పనిచేసిన మహనీ యుడు. కాబట్టే జన నాయక్ కర్పూరీ ఠాకూర్ గా పిలవబడ్డారు.అధిపత్య కులాల రాజకీయాధిపత్యం వహించే బీహార్లో కర్పూరీ ఠాకూర్ గారి కృషితో బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు.1978లో జనసంఘ్ మద్దతుతో ముఖ్యమం త్రిగా ఉన్నవుడు మండల్ కమిషన్ ఓబీసీ రిజర్వేషన్ సిఫారసు చేయకముందే బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది జననాయక్ కర్పూరి ఠాకూర్ ప్రభుత్వం. బీసీలతో పాటు అత్యంత వెనుకబడి వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్, రామ్ విలాస్ పాశ్వాన్, నితీష్ కుమార్ వంటి నేటి తరం బీహారీ నాయకులు.. కర్పూరీ ఠాకూర్ గారి నాయకత్వంలో విద్యార్థి దశ నుంచి ఎదిగారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన దేశవ్యాప్త ఉద్య మానికి కర్పూరి ఠాకూర్ స్ఫూర్తి. ఆయన స్ఫూర్తితో సామాజిక మార్పు కోసం పోరాడాలన్నారు.నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభ్యున్నతి కోసం దోహదపడుతోంది. 27 మంది ఓబీసీలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

కేంద్ర విశ్వవిద్యాలయాల్లో బ్యాక్ లాగ్ పోస్టులు వేలసంఖ్యలో భర్తీ చేస్తోంది. బీసీలను గొప్ప సామాజికవేత్తలుగా తయారుచేయడంతో కృషి చేస్తున్నారు. పీఎం విశ్వకర్మ యోజనతో వెనుకబడిన కులవృత్తుల వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. వెను కబడిన వర్గాల అభ్యున్నతి కోసం జన్ నాయక్ కర్పూరీ ఠాకుర్ గారి స్ఫూర్తితో ముందు కెళ్లాలి. కర్పూరీ ఠాకూర్ కు భారతరత్న బిరుదు ప్రకటించిన మోదీ ప్రభుత్వానికి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా వారికి కోటికోటి ధన్యవాదాలు అర్పిస్తూ, యావత్తు బీసీల తరవున వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబ్ నగర్ పార్లమెంట్ బరిలో యూత్

● యువకులను దింపే ఆలోచనలో బీజేపీ అధిష్టానం ● సామాజిక సమీకరణాలు, రాజకీయ అనుభవం ● గత శాసన సభ ఎన్నికలలో టికెట్ ఆశించి పరాభవం పొందిన వారికి అవకాశం ● పార్లమెంట్ టికెట్ ఆశావహుల్లో ముందంజలో బిసి సామాజిక వర్గానికి చెందిన దేవరకద్ర బాలన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పరాభవం పొందించ బీజేపీ, పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని కుతూహలంగా ఉంది. నిన్న తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లా అద్యక్షులు మరియు వివిధ మొర్చల అద్యక్షులు మార్చి తన దూకుడును కొనసాగిస్తున్నది. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ కార్యకర్తలు అధికం గా ఉన్న, బడా నాయకుల మధ్య సఖ్యత కరువయ్యి పార్టీ ప్రతిసారీ ఓటమి చవి చూసింది. కానీ ఇప్పటి పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నవి. మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో కార్యకర్తలను సన్నద్ధం చేస్తూ గెలుపే లక్ష్యంగా పావులు కదువుతుంది. గతః ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని ఈ పార్లమెంట్ పరిధిలోని భుత్పూర్ నందు సమావేశం ఏర్పాటు చేయడం కూడా దీనికి ప్రధానకారణం. పార్లమెంట్ బరిలో ఉండే అభ్యర్థి కోసం అన్ని కోణాలలో సమాలోచనలు చేస్తున్న బీజేపీ అధిష్ఠానం, యువకులను బరిలో దింపేందుకు ప్రయత్నిస్తున్నది.

ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ముఖ్యంగా యువకులు భారతీయ జనతా పార్టీకి మగ్గుచుపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. మహబూబ్ నగర్ పార్లమెంట్ అనే సరికి అందరికీ, కేవలం అగ్రవర్ణాలు అందులో కేవలం ముగ్గురు లేదా నలుగురు పేర్లే వినిపించడం వలన ప్రజలు ముఖ్యంగా బీసీలు విసుగు చెందారు. ఈ పార్లమెంట్ పరిధిలో బిసి జనాభా అధికంగా ఉండటం, గత అనేక సంవత్సరాలుగా వారికి రాజకీయ అవకాశం రాకపోవడం వంటి ముఖ్య విషయాలు మరియు బహుజనుల ముఖ్యంగా బీసీల అభివృద్ధికి బీజేపీ కట్టుబడిందనే నమ్మకాన్ని కలిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. యువకులలో రాజకీయ చైతన్యం పెంపొందించే దిశగా, రాజకీయ మరియు పాలన పరమైన అనుభవం కలిగిన నాయకుణ్ణి బీజేపీ బరిలో దింపనుంది. ఈ ప్రక్రియలో భాగంగా పార్టీపై సంస్థాగతంగా పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ, గత శాసనసభ ఎన్నికలలో టికెట్ ఆశించి పరాభవం పొందిన వారికి అవకాశం వచ్చేలా ఉన్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా వేల పార్లమెంట్ అభ్యర్థుల పరిశీలనలో మహబూబ్నగర్ నుండి గతంలో దేవరకద్ర నియోజకవర్గం నుండి ఎంఎల్ఏ టికెట్ ఆశించిన దేవరకద్ర బాలన్న ముందు వరుసలో ఉన్నారు. దేవరకద్ర బాలన్న రాజకీయ ప్రస్థానం అర్.ఎస్.ఎస్, బి.జె.వై.యం తో ప్రారంభం అయ్యి బీజేపీ నందు బూత్ స్థాయి కార్యకర్త నుండి నేడు రాష్ట్ర నాయకులుగా ఎదిగారు.

సంస్థాగత క్రమశిక్షణలు కలిగిన బీజేపీ పార్టీలో ఉంటూ, గ్రామపంచాయతీ వార్డు మెంబర్ నుండి నేడు కార్పొరేటర్ భాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా దేవరకద్ర నియోజకవర్గం నందు పార్టీ పటిష్టతకు కృషిచేస్తూ, పలు సందర్భాలలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిని అనునిత్యం కంటికి రెప్పలుగా కాపాడుకునే ప్రయత్నం చేశారు.

## జనసేనకు గాజు గ్లాసు గుర్తును ఖరారు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన పార్టీకి గాజు గ్లాసును గుర్తుగా ఖరారు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు ఈ-మెయిల్ ద్వారా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి అందాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తును కేటాయించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపైనే జనసేన అభ్యర్థులు పోటీ చేసిన విషయం విదితమే. అదే విధంగా ఈ సారి ఎన్నికల్లో కూడా గాజు గ్లాసు గుర్తుతోనే జనసేన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవనున్నారు. ఈ ఉత్తర్వు కాపీలను పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్ బుధవారం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అందచేశారు.

## ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన లేదు

మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీపై మంత్రి చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బుధవారం మీడి యాతో మంత్రి మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన లేదని అన్నారు. 25 ఏళ్ళు ఎమ్మెల్యేగా పనిచేశానని, ఇప్పుడు రెస్ట్ తీసుకుం టానని సీఎం జగన్కు చెప్పినట్లు తెలిపారు. రాజకీయాల్లో విసిగిపోయానన్నారు. పార్టీ కోసం తప్పకుండా పోటీ చేయాలని సీఎం జగన్ కోరుతున్నారని.. అయితే పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని సీఎంకు చెప్పానన్నారు. అయితే అందుకు ముఖ్యమంత్రి ఒప్పుకోవడం లేదన్నారు. తన పోటీపై సీఎం జగన్కు ఇంకా స్పష్టత ఇవ్వలేదన్నారు.మీకు నచ్చితే పోటీ చేస్తా..లేకపోతే తప్పుకుంటాను.

# యాదగిరిగుట్ట భక్తులకు మెరుగైన సేవలు

జిల్లా ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిశా నిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు యాదగిరిగుట్ట ప్రెసిడెన్షియల్ అతిథి గృహంలో వై.టి.డి.ఎ., అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్షిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందేలా, ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యాదగిరిగుట్ట దివ్యక్షేత్రంలో భక్తులకు కావలసిన వసతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, స్వామి వారిని భక్తులు ఎలాంటి ప్రయాసలకు లోను కాకుండా సులభంగా దర్శనం చేసుకునేలా, క్షేత్రానికి వచ్చే రాబడి కోసం కాకుండా భక్తులకు కావలసిన అవసరాల పట్ల దృష్టి పెట్టాలని తెలిపారు. కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రిని ఆహ్వానించి యాదగిరిగుట్ట, బస్వాపూర్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దాతలకు సంబంధించి స్థలాలు వారికి మంజూరు చేస్తే వారే కాటేజీల నిర్మాణం చేసుకుంటారని సూచించారు. యాదగిరిగుట్టలో మంజూరైన కోర్టు కోసం భవనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుకు సూచించారు.

బస్వాపూర్ సంబంధించి 3 లక్షల క్యూబిక్ మీటర్ల బండ్ వర్క్ 93 శాతం పూర్తయ్యిందని, 11.39 టి.ఎం.సి. లను నిల్వ చేయవచ్చునని, తిమ్మాపూర్, చోక్లానాయక్ండా సంబంధించి నష్టపరిహారం, వునరావాస చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ సంబంధించి వేసవి సమీపిస్తున్నందున మల్లన్నసాగర్ నుండి మనకు కావలసిన 16 కిలో మీటర్ల పైప్ లైన్ బ్యాలెన్స్ వర్క్ ఒక నెలలో పూర్తి చేసి త్రాగునీరు అందించాలని ఆదేశించారు. సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి ఆటంకం కలుగకుండా విద్యుత్ ఓవర్ లోడ్ సమస్య లేకుండా చూడాలని, ట్రాన్సార్మర్ల కోసం విద్యుత్ శాఖకు 5 కోట్లు మంజూరు చేస్తున్నామని, త్వరలో మరో 5 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ వృద్ధులకు, చిన్న పిల్లలు, షుగర్ తదితర వ్యాధులతో బాధపడే భక్తులు స్వామి వారి దర్శనం కోసం ఇబ్బందులు పడకుండా మరు గుదొడ్ల సౌకర్యం, యాత్రికులకు కావలసిన పాలు, ఆహారం, మంచినీరు, అవసరాల కోసం షావులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, చాలా మంది ఉపాధి, షావులు కోల్పోయారని తెలియచేస్తూ స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి దేవాదాయ శాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టరు హనమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనవు కలెక్టరు ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనవు కలెక్టరు జీ.వీరారెడ్డి, వై.టి.డి.ఎ. వైస్ ఛైర్మన్ కిషన్ రావు, యాదగిరిగుట్ట ఇ.ఓ. రామకృష్ణారావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# ‘జన నాయక్’ భారత రత్న

**సరిగ్గా గణతంత్ర దినోత్సవానికి మూడు రోజుల ముందుగానే రాష్ట్రపతి భవన్ భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. బీహార్ రాష్ట్రానికి చెందిన మాజీ ముఖ్యమంత్రి.. కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రీ కర్పూరీ ఠాకూర్ కు భారతరత్న పురస్కారం అందిస్తున్నట్టు వివరించింది. ఇంతకీ ఎవరు ఈ కర్పూరీ ఠాకూర్? రాష్ట్రపతి భవన్ ఆయనకు ఎందుకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన భారతరత్నను ప్రకటించింది? బీహార్లో కాంగ్రెస్సేతర ముఖ్యమంత్రిగా అయినటువంటి కర్పూరీ ఠాకూర్ కార్యక్రమాలు చేపట్టారు? అక్కడి ప్రజల్లో ఎటువంటి ముద్ర వేయగలిగారు? అకస్మాత్తుగా ఆయనపై రాష్ట్రపతి భవన్‌కు ఎందుకు ప్రేమ కలిగింది? భారతరత్న పురస్కారం అందించే వైపు ఎందుకు అడుగులు వేయించింది? ఈ వివరాలన్నీ ఈ కథనంలో తెలుసుకుందాం.**









‘జన నాయక్’ గా ప్రసిద్ధి పొందిన బిహార్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కర్పూరీ ఠాకుర్ కు కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించింది. భారతదేశానికి ముఖ్యంగా బిహార్ ప్రజలకు చేసిన కర్పూరీ ఠాకుర్ చేసిన సేవలను గుర్తించి%ొా% ఆయన మరణించిన 36 ఏళ్లకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం రాత్రి ఈ పురస్కారానికి ఆమోద ముద్ర వేడయంతో%ొా% కర్పూరీ ఠాకుర్ శత జయంతికి ఒక రోజు ముందు భారతరత్న ప్రకటించింది.

బిహార్‌లోని సమస్తీపుర్ జిల్లాలో కర్పూరీ గ్రామంగా పేరొందిన పితౌంజియాలో గోకుల్ ఠాకుర్, రామ్ దులారీదేవీలకు 1924 జనవరి 24న జన్మించారు. కర్పూరీ ఠాకుర్. అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన నాయీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన కర్పూరీ ఠాకుర్%ొా% తాను జన్మించిన బీహార్ లోనే కాదు మొత్తం ఉత్తరాది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపించారు. అందుకే అక్కడి ప్రజలు ఆయనను జన్ నాయక్ అని పిలుస్తారు.. ఆయన విద్యార్థి దశలో ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్‌లో చేరి రాజకీయాలు మొదలుపెట్టారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి డిగ్రీలోనే కాలేజీ చదువులకు స్వస్తి చెప్పారు. 1942 నుంచి 1945 మధ్యలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నందుకు అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను జైలులో వేసింది. 26 నెలలు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం సొంత గ్రామం పితౌంజియా పాఠశాల అధ్యాపకుడిగా వృత్తి జీవితం ప్రారంభించిన ఆయన 1952లో తొలిసారి తాజ్ పుర్ నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలో అడుగుపెట్టారు. . అప్పట్లో ఆస్ట్రియాకు బీహార్ నుంచి ఒక ప్రతినిధి బృందం వెళ్లగా.. ఇందులో కర్పూరీ ఠాకూర్ కూడా ఉన్నారు. అక్కడికి వెళ్లి ఎందుకు కోటు కావలసి ఉండటం.. అది ఆయన దగ్గర లేకపోవడంతో స్నేహితుడి వద్ద అడిగి తీసుకెళ్లారు. అయితే ఆ కోటు చినిగి ఉన్నప్పటికీ.. అలాగే తీసుకెళ్లారు. ఆ కోటు చూసిన యుగోస్లోవియా అధినేత మార్షల్ టిటో ఆయనకు కొత్త కోటు అందించారు.. స్వాతంత్ర్యానంతరం 1988లో చనిపోయే వరకూ ఆయన 36 ఏళ్ల సుదీర్ఘ కాలం ఓటమి ఎరుగని ప్రజాప్రతినిధిగా కొనసాగారు.

తొలి నుంచీ హిందీ భాషకు ప్రాధాన్యమిచ్చిన ఆయన బిహార్ విద్యా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన భాషల జాబితా నుంచి ఇంగ్లీష్‌ను తొలగించారు. ఆంగ్ల మాధ్యమ పాఠ్యాంశాల కారణంగా బిహారీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న ఉద్దేశంతో ఆయన ఆ కీలక నిర్ణయం తీసుకున్నారు.

## సంస్కరణలు ఎన్నో


కర్పూరి ఠాకుర్ 1967లో తొలిసారి ఉప ముఖ్యమంత్రి కాగానే స్కూల్స్‌లో ఇంగ్లిష్‌ను రద్దు చేశారు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. కానీ దీనివల్ల ఆయన సామాన్యుల వద్దకు చదువును తీసుకువెళ్ళగలిగారనేది నిజం. అప్పట్లో మెట్రిక్యులేషన్‌లో ఇంగ్లిష్ సబ్జెక్టులో తప్పినవారంతా తాము ‘కర్పూరి డివిజన్’ పాసయ్యామని సరదాగా చెప్పుకుంటూ ఉండేవారు. ఠాకుర్ ఉపముఖ్యమంత్రితోపాటు విద్యాశాఖను కూడా చూసేవారు. ఆయన చేసిన ప్రయత్నాల కారణంగా మిషనరీ స్కూళ్ళు హిందీలో విద్యాబోధన ప్రారంభించాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఆయన స్కూలు ఫీజులను రద్దు చేశారు. భారతదేశంలో మెట్రిక్యులేషన్ వరకు ఉచిత విద్యను ప్రకటించిన తొలి ముఖ్యమంత్రి కూడా కర్పూరీ ఠాకురే. బిహార్‌లో ఉర్దూను రెండో అధికార భాషగా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. 1971లో ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఆదాయం లేని భూములపై పన్నును రద్దుచేసి రైతులకు అతిపెద్ద ఊరట కలిగించారు. అప్పట్లో బిహార్ సచివాలయంలో నాలుగోతరగతి ఉద్యోగులకు లిఫ్ట్‌ను వినియోగించుకోవడానికి అవకాశం ఉండేది కాదు. ఠాకుర్ ముఖ్యమంత్రి కాగానే నాలుగో తరగతి ఉద్యోగులు కూడా లిఫ్ట్‌ను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు. ఈ రోజుల్లో ఇలాంటి చర్య చాలా చిన్నదిగా కనిపించవచ్చు. కానీ రాజకీయాలలో ఇది భారీ సందేశాన్నే ఇస్తుంది.



## సాదాసీదాగా కుమార్తె వివాహం

అతను బీహార్ సీఎంగా ఉన్నప్పుడు, అతను తన కుమార్తె వివాహానికి ఏ ఒక్క మంత్రివర్గ సభ్యుడిని కూడా పిలవలేదట. తన గ్రామంలో అత్యంత సాదాసీదాగా తన కుమార్తెను వివాహం చేశాడు. ఆ రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండా దర్భంగా, సమీప ప్రాంతాలలోని ఏ విమానాశ్రయంలోనూ రాష్ట్ర ప్రభుత్వ విమానాలు దిగరాదని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆఖరి క్షణంలో పెళ్లి విషయం తెలిసి మంత్రులు అక్కడికి చేరుకోలేరేమోనని భయపడి అలా ఆర్డర్ ఇచ్చాడు. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న కర్పూరి ఠాకూర్ తన కుమార్తె వివాహం దేవఘర్ ఆలయంలో జరగాలని భావించారు. అయితే కర్పూరి భార్య పట్టుబట్టడంతో గ్రామంలో వివాహం జరిగింది. సాధారణంగా ముఖ్యమంత్రి కుమార్తె వివాహం అంటే ఆ సందడి గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. కానీ రెండు సార్లు ముఖ్యమంత్రి అయినా కూడా ఒక సాధారణ వివాహం జరిపించాడు. ఇది ఠాకూర్ గురించి ఒక చిన్న కథ మాత్రమే. ఇలాంటివి కథలు ఎన్నో ఉన్నాయి. ఎందరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారు. చివరిసారిగా 1985 లో సోన్ బర్స అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారతీయ లోక్‌దళ్ అభ్యర్థిగా విధాన సభకు ఎన్నికయ్యారు. ఆ పదవీ కాలం ముగియక ముందే 1988 ఫిబ్రవరి 17న 64 ఏళ్ల వయసులో కన్నుమూశారు. 36 ఏళ్లు నిరాటంకంగా బిహార్ విధానసభ సభ్యుడిగా కొనసాగిన ఆయనకు మరణించిన 36 ఏళ్ల తర్వాత భారతరత్న దక్కడం విశేషం.







## ఠాకూర్ వారసత్వం కోసం పార్టీలు,

బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకుర్ జయంతి అయిన జనవరి 24వ తేదీకి కొన్నాళ్లుగా ఆ రాష్ట్రంలో ప్రాధాన్యం పెరుగుతూ వస్తోంది. అక్కడి రాజకీయ పార్టీలన్నీ ఆయన వారసులం తామే అని చెప్పుకోవడానికి పోటీ పడుతుంటాయి. బిహార్‌లో కనీసం రెండు శాతం కూడా లేని నాయీబ్రాహ్మణ కులంలో పుట్టి, పెద్ద నాయకుడిగా ఎదిగిన కర్పూరి ఠాకూర్ వారసత్వం కోసం పార్టీలు, నాయకులు ప్రయత్నించడానికి కారణం ఉంది. అది.. అత్యంత వెనుకబడిన వర్గాల నాయకుడి గా కర్పూరి ఠాకూర్‌కు ఉన్న గుర్తింపు. అత్యంత వెనుకబడి కులాలు (ఈబీసీ) అనేవి బిహార్‌లో తక్కువ జనాభా కలిగిన వేర్వేరు కులాలు. ఈ వర్గంలో 100కు పైగా కులాలు ఉన్నాయి. అయితే ఈ కులాలను విడివిడిగా చూస్తే ఎన్నికల లెక్కల ప్రకారం పెద్దగా ప్రభావం చూపేవిలా కనిపించవు. కానీ మొత్తంగా చూస్తే ఈ కులాల ఓట్ బ్యాంకు 29శాతం. నితీష్‌కుమార్‌ను 2005లో ముఖ్యమంత్రిని చేయడంలో ఈ ఈబీసీనే కీలక పాత్రపోషించింది. దీంతో ఈ గ్రూపు బిహార్ రాజకీయాలలో కీలకంగా మారింది. ప్రతి రాజకీయ పార్టీ తన ఓటుబ్యాంకులో ఈ గ్రూపు ఉండాలని కోరుకుంటూ ఉం టుంది.

## బిహార్ లో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా కర్పూరీ ఠాకుర్ !

1952లో తొలిసారి తాజ్ పుర్ నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలో అడుగుపెట్టిన కర్పూరీ ఠాకుర్%ొా% 1988లో చనిపోయేవరకు 36 ఏళ్ల సుదీర్ఘ కాలం ఓటమి ఎరుగని ప్రజాప్రతినిధిగా ఉన్నారు. 1970లో సోషలిస్టు పార్టీ తరఫున బిహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ స్థానానికి ఎదిగిన తొలి కాంగ్రెసేతర నేతగా గుర్తింపు పొందారు. 1977 నుంచి 79 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముంగేరీలాల్ కమిషన్ సిఫార్సుల మేరకు ఓబీసీలకు 26% రిజర్వేషన్లు అమలుచేసి వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి బాటలు పరిచారు. ఓబీసీల అభ్యున్నతి కోసం ఆయన వేసిన బీజమే 90వ దశకంలో మండల్ కమిషన్ సిఫార్సుల అమలుకు ప్రాణం పోసింది. సరళమైన జీవన విధానం, సామాజిక న్యాయ నినాదంతో బిహార్ ప్రజల గుండెల్లో నిలిచిపోవడమే ఆయనను ఓటమి ఎరుగని నేతగా చేసింది. జయప్రకాశ్ నారాయణ్‌తో సన్నిహితంగా పని చేసిన ఆయన దేశంలో అత్యవసర పరిస్థితులు విధించిన రోజుల్లో జనతా పార్టీలోని ఇతర ప్రముఖులతో కలిసి సంపూర్ణ విప్లవ ఉద్యమం నడిపించారు. 1979లో జనతా పార్టీ చీలిపోయినప్పుడు చరణ్‌సింగ్ వర్గంవైపు నిలిచారు. కర్పూరీ ఠాకూర్ తరలించి అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపేవారు. రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రి అయినప్పటికీ ఎటువంటి అవినీతికి పాల్పడలేదు. చివరికి ఆయనకు సొంత కారు, ఇంత ఇల్లు కూడా సమకూర్చుకోలేదు. చివరికి సరైన దుస్తులు కూడా ఆయనకు ఉండేవి కావు. రాజకీయంగా కర్పూరీ ఠాకూర్ అంచలంచెలుగా ఎదిగారు.



## ప్రధాని మోదీ, బిహార్ సిఎం నీతీశ్ ప్రశంసలు

‘జన నాయక్’ కర్పూరీ ఠాకుర్ కు భారతరత్న ప్రకటించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. “పేదరికం అంచున నిలిచిన వారి కోసం కృషి చేసిన, సమానత్వం కోసం పోరాడిన సోషలిస్టు నేతకు దక్కిన గౌరవమిదని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. తన దార్శనికతతో భారత సామాజిక, రాజకీయ చరిత్ర గతిని మార్చిన నేత కర్పూరీ ఠాకుర్” అని ఆయన కొనియాడారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకుర్ శతజయంతిని పురస్కరించుకుని ప్రధాని మోదీ ఘన నివాళులర్పించారు.

అనంతరం “సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి . ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ, ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన.. ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాలపైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు” అని ప్రధాని తెలిపారు.

# ఇంగ్లాండ్‌కు మరో షాక్



టీమిండియాతో టెస్టు సిరీస్ ప్రారంభంకాక ముందే ఇంగ్లాండ్ల జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. వ్యక్తిగత కారణాలతో భారత్ సిరీస్ నుంచి స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తప్పుకున్న విషయం తెలిసిందే. తాజాగా యువ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ తొలి టెస్టుకు దూరమయ్యాడు. వీసా సమస్య కారణంగా భారత్లో అడుగుపెట్టలేకపోయిన బషీర్ తిరిగి ఇంగ్లాండ్కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ల జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ స్పందించాడు. ఇలాంటి విషయాలతో తనకు చిరాకు వస్తుందని అన్నాడు. అరంగ్రేట్ర ప్లేయర్కు ఇలా జరగడం నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. "డిసెంబర్ మధ్యలో భారత్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ల జట్టును ప్రకటించారు. కానీ బషీర్ ఇండియా రావడానికి ఇప్పటికీ వీసా లేదు. అతడి విషయంలో ఫ్రస్టేషన్ వచ్చింది. ఇంగ్లాండ్ల టెస్టు జట్టులో తొలి సారి అవకాశం దక్కించుకున్న అతడికి ఇలాంటి అనుభవం ఎదురుకాకూడదు". "షోయబ్ బషీర్ గురించి బాధ పడుతున్నా. అయితే ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్న మొదటి వ్యక్తి బషీర్ మాత్రమే కాదు. గతంలో చాలా మందిఎదుర్కొన్నారు. ఒక ఆటగాడిని ఎంపిక చేసిన తర్వాత, అతడు వీసా కారణంగా జట్టులో లేకపోతే కెప్టెన్గా చిరాకు వస్తుంది.

అతడి వీసా సమస్య పరిష్కారం కోసం కొందరు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ నిరాశే మిగిలింది" అని బెన్ స్టోక్స్ అన్నాడు. బషీర్ పాకిస్థాన్ సంతతికి చెందిన వాడు. అయితే ఇంగ్లాండ్ల జట్టు మొత్తం అబుదాబి నుంచి ఆదివారమే భారత్కు చేరుకుంది. బషీర్ మాదిరిగానే రెహాన్ అహ్మద్ కూడా పాక్ సంతతి. కానీ వన్డే ప్రపంచకప్లో స్టాండ్ల బై ప్లేయర్గా రెహాన్ మహ్మద్ ఎంపికవ్వడంతో అతడి వద్ద అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అన్నీ ఉన్నాయి. గతేడాది ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కూడా వీసా కారణాలతో జట్టుతో కాకుండా ఆలస్యంగా ఇండియాకు వచ్చాడు.

# పతకాలు, అవార్డులు సాధించడం గర్వంగా ఉంది

**క్రీడల రంగానికి నిరంతర ప్రోత్సాహం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన**





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం సచివాలయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు, భవిష్యత్తు టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సీఎం శాలువాలతో సత్కరించి, వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ప్రతి క్రీడాకారుడు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, జాబితాను రూపొందించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం తగినంత ప్రోత్సహం అందిస్తుందని అన్నారు. అర్హతలకు అనుగుణంగా ఆర్థిక సాయం, ఉద్యోగావకాశాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉన్నదని సీఎం అన్నారు. ఈ సందర్భంగా విజేతలందరూ తమ పతకాలను, అవార్డులను సగర్వంగా ముఖ్యమంత్రికి చూపించారు. ముఖ్యమంత్రి అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. హుసాముద్దీన్ (బాక్సింగ్ మరియు కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషా సింగ్ (షూటింగ్ , ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్ (బాక్సింగ్లో కాంస్య పతకం), కినాన్ చెనై దారియస్ (షూటింగ్లో బంగారు పతక విజేత), అగసర నందిని (అథ్లెటిక్స్లో కాంస్య పతక విజేత), ఎన్. సిక్కి రెడ్డి (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్) పి. గాయత్రి గోపీచంద్ (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్).



# అందుకే పుజారాను తీసుకోలేదు







యువ ప్లేయర్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే సీనియర్లను జట్టులోకి తీసుకోలేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు. ఇంగ్లాండ్తో స్వదేశంలో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఉప్పల్ వేదికగా రేవు తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సారథి రోహిత్ శర్మ పాల్గొన్నాడు. ఆసక్తికర అంశాలను వివరించాడు. వ్యక్తిగత కారణాలతో విరాట్ కోహ్లి దూరమవ్వడంతో సీనియర్ చెతేశ్వర్ పుజారా జట్టులోకి వస్తాడని భావించారంతా. ఎందుకంటే రంజీ ట్రోఫీలో పుజారా సత్తాచాటుతున్నాడు. జార?ండ్పై డబుల్ సెంచరీతో పాటు నిలకడగా పరుగులు సాధిస్తున్నాడు. కానీ కోహ్లి స్థానంలో యువ బ్యాటర్ రజత్ పటిదార్ జట్టులోకి వచ్చాడు. దీనిపై రోహిత్ స్పందిస్తూ.. "అనుభవజ్ఞులైన ఆటగాళ్లను పరిగణనలోకి తీసుకోకపోవడం కష్టతరమే. వాళ్లు జట్టుకు అందించిన విజయాలు, సాధించిన పరుగులు, వాళ్ల అనుభవాన్ని విస్మరించడం చాలా కష్టమే" అని పేర్కొన్నాడు.
కానీ యువ ప్లేయర్లుకు విదేశాల్లో కాకుండా అనుకూలమైన పరిస్థితుల్లో అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో కీలక నిర్ణయాలు తీసుకున్నామని రోహిత్ తెలిపాడు.
అయితే ఎవరికైనా టీమిండియా తలుపు తట్టే అవకాశం ఉందని, ఫిట్నెస్ కాపాడుకుంటూ మెరుగైన ప్రదర్శన చేస్తే తిరిగిరావొచ్చని అన్నాడు. మరోవైపు తుది జట్టు ఎంపిక తనకు తలనొప్పిగా మారిందని రోహిత్ శర్మ పేర్కొన్నాడు. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్లలో ఎవరిని సెలక్ట్ చేయాలో తెలియట్లేదని చెప్పాడు.
"వికెట్ బౌన్సు సహకరించినా, సహకరించకపోయినా కుల్దీప్ ఎక్స్ ఫ్యాక్టర్గా ఉంటాడు. అద్భుతమైన వైవిధ్యాలతో బంతులు సంధిస్తాడు. ఎంతో తెలివైన బౌలర్. అయితే అశ్విన్, జడేజా గొప్ప ప్రదర్శనల కారణంగా భారత్లో కుల్దీప్ టెస్టులు ఆడే అవకాశం పెద్దగా రాలేదు. మరోవైపు అక్షర్ గొప్ప ఆల్రౌండర్. అతడి రాకతో లోయర్ ఆర్డర్ బలోపేతంగా మారుతుంది. ఇక్కడి పరిస్థితుల్లో ప్రత్యేకంగా టెస్టుల్లో అతడు నిలకడైన ప్రదర్శనతో సత్తాచాటుతున్నాడు.
అతడు కూడా మాకు కీలకమే. వారిద్దరిలో ఒకరినే ఎంచుకోవాల్సి వస్తుంది. ఇది మాకు తలనొప్పిగా మారింది" అని రోహిత్ వివరించాడు. కాగా, రేవు ఉదయం 9.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది.

# దద్దరిల్లేలా ఉప్పల్ స్టేడియం..

## గూస్‌బంప్స్ వీడియో!



ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్కు టీమిండియా సిద్ధమైంది. అయిదు టెస్టుల సిరీస్లో భాగంగా రేవు ఉప్పల్ వేదికగా తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ టెస్టులో విజయం సాధించి బోణీ కొట్టాలని ఇరు జట్లు పట్టుదలతో బరిలోకి దిగుతున్నాయి. అయితే టీమిండియా దాదావు అయిదేళ్ల తర్వాత టెస్టు క్రికెట్ కోసం హైదరాబాద్కు వచ్చింది. మరోవైపు ఈ మ్యాచ్ కోసం ఉప్పల్ స్టేడియాన్ని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వైభవంగా సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియానికి సంబంధించి ఓ వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. చార్మినార్ను చూపిస్తూ ప్రారంభమైన ఈ వీడియోలో ఉప్పల్లో భారత్ సాధించిన టెస్టు విజయాలను గ్రాండ్గా చూపించింది. ఉప్పల్ టీమిండియా విజయాల అడ్డా అంటూ సాధించిన రికార్డులు వీడియోలో పేర్కొంది. ఉప్పల్ స్టేడియంలో భారత్ ఇప్పటివరకు అయిదు టెస్టులు ఆడగా, నాలుగింట్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. 2010లో ఉప్పల్లో టీమిండియా తొలిసారిగా టెస్టు ఆడింది. న్యూజిలాండ్తో జరిగిన ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా, ఈ టెస్టులో హర్భజన్ సింగ్ అజేయంగా 111 పరుగులు సాధించడం విశేషం. సెహ్వాగ్ (96) తటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. రెండేళ్ల తర్వాత న్యూజిలాండ్తో టెస్టు కోసం భారత జట్టు మరోసారి హైదరాబాద్కు వచ్చింది. ఈ మ్యాచ్లో కివీస్పై ఇన్నింగ్స్ 115 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. చెతేశ్వర్ పుజారా 159 పరుగులు చేశాడు. రెండు ఇన్నింగ్స్ కలిపి రవిచంద్రన్ అశ్విన్ 12 వికెట్లతో సత్తాచాటాడు. 2013లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లోనూ టీమిండియా విజయభేరి మోగించింది. ఇన్నింగ్స్ 135 పరుగుల తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్లో పుజారా (204) డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. అలాగే 2017లో బంగ్లాదేశ్తో టీమిండియా ఆడిన ఏకైక టెస్టుకు హైదరాబాద్ ఆతిథ్యం ఇచ్చింది. ఈ మ్యాచ్లో భారత్ 208 పరుగుల తేడాతో గెలిచింది. తొలి ఇన్నింగ్స్లో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి (204) ద్విశతకంతో చెలరేగాడు. ఇక, ఉప్పల్ వేదికగా 2018లో వెస్టిండీస్తో ఆడిన టెస్టులో భారత్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పంత్ (92) సెంచరీ మిస్ అయ్యాడు. కాగా, ఉప్పల్లో జరిగిన చివరి నాలుగు టెస్టుల్లో అశ్విన్ భారత జట్టులో ఉన్నాడు.



# చరిత్ర సృష్టించిన రోహన్ బోపన్న

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బొప్పన్న చర్రి సృష్టించాడు. పురుషుల డబుల్స్ టెన్నిస్ చర్రిలో ప్రపంచ నంబర్ వన్గా నిలిచిన అతి పెద్ద వయస్కుడిగా బోపన్న అరుదైన రికార్డు సాధించాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్లో సెమీఫైనల్స్కు అర్హత సాధించి ఈ ఘనత అందుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్ ముగిసిన అనంతరం తాజా ర్యాంక్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఆస్ట్రేలియా ఓపెన్లో మెన్స్ డబుల్లో మాథ్యూ ఎబ్డెన్తో కలిసి రోహన్ బోపన్న బరిలోకి దిగిన విషయం తెలిసిందే. తన కెరీర్లో అత్యుత్తమ ర్యాంక్ అయిన మూడో స్థానంతో ఈ గ్రాండ్ల స్లామ్లో అడుగుపెట్టాడు. తన భాగస్వామితో వరుస విజయాలతో దూసుకెళ్తున్నాడు. ఇవాళ జరిగిన క్వార్టర్ ఫైనల్లోనూ ఈ జోడీ అదరగొట్టారు. అర్జెంటీనా జంట మాక్సిమో గొంజాలెజ్, ఆంద్రూ మోల్టెనిపై బోపన్న జోడి 6-4, 7-6 వరు సెట్లతో ఆధిపత్యం చెలాయించారు.
46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో ప్రత్యర్థికి బోపన్న జోడీ అవకాశం ఇవ్వకుండా సెమీఫైనల్కు దూసుకెళ్లారు. ఈ క్రమంలో బోపన్న ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ను అందుకున్నాడు. అయితే డబుల్స్లో వరల్డ్ నంబర్ వన్ ర్యాంక్ను సాధించిన నాలుగో భారత క్రీడాకారుడిగా రోహన్ బోపన్న రికార్డు సాధించాడు. అంతకుముందు భారత్ తరవున లియాండర్ పేస్, మహేశ్ భూపతి, సానియా మీర్జా ఈ ఘనత సాధించారు. మరోవైపు సెమీఫైనల్కు చేరడంతో మాథ్యూ ఎబ్డెన్ కూడా తన ర్యాంక్ను మెరుగుపర్చుకునాడు. రెండో ర్యాంక్కు చేరుకోనున్నాడు. కాగా, గతేడాది బోపన్న జోడీ యూఎస్ ఓపెన్ ఫైనల్లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అయితే గ్రాండ్స్లామ్ ఫైనల్కు అర్హత సాధించిన అతిపెద్ద వయస్సు ప్లేయర్గా బోపన్న గతంలో రికార్డులకెక్కాడు. ఇప్పుడు తాజాగా ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ను సాధించడం విశేషం. గతంలో అత్యధిక వయస్సులో నంబర్ వన్ ర్యాంక్ను సొంతం చేసుకున్న రికార్డు అమెరికాకు చెందిన రాజీవ్ రామ్ (38 ఏళ్లు) పేరిట ఉంది. బోపన్న టెన్నిస్లో అడుగుపెట్టి 20 ఏళ్లు గడిచాయి.

# కోహ్లి స్థానంలో అతడే

## ఇంగ్లాడ్‌తో తొలి టెస్టు ఆడే భారత్ తుదిజట్టు ఇదే

సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికా సిరీస్ను సమం చేసి, అఫ్గానిస్థాన్ను 3-0తో చిత్తుచేసిన రోహిత్ సేన మరో సమరానికి సిద్ధమైంది. ఇంగ్లాండ్తో స్వదేశంలో అయిదు టెస్టుల సిరీస్ను ఆడనుంది. ఉప్పల్ వేదికగా రేపటి నుంచి తొలి టెస్టు ప్రారంభం కానుంది. అయితే భారత్లో భారత్ను ఓడించాలంటే ఏ జట్టుకైనా కష్టతరమే. పుష్కరకాలం నుంచి టీమిండియాకు తిరుగులేదు. కానీ ఆఖరిగా మన జట్టు ఓడింది ఇంగ్లాండ్ల చేతిలోనే. ఈ నేపథ్యంలో రోహిత్సేన ఫేవరేట్ అయినప్పటికీ సిరీస్పై సర్వత్రా ఆసక్తి పెరిగింది. మరోవైపు ఇంగ్లాండ్ల బాజ్బాల్ విధానం భారత్లోని స్పిన్ పిచ్లపై ఎలా పనిచేస్తుందని క్రికెట్ ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అయితే ఇంగ్లాండ్ల ఈ సారి తెలివిగా బరిలోకి దిగుతోంది. తొలి టెస్టు ఆరంభానికి ఒక్క రోజు ముందే తుదిజట్టును ప్రకటించింది. ఒకే ఒక్క పేసర్తో, ముగ్గురు స్పిన్నర్లతో ఆడనుంది. 1962 తర్వాత ఒక పేసర్తో బరిలోకి దిగడం ఇంగ్లాండ్కు ఇదే ప్రథమం. అయితే వ్యక్తిగత కారణాలతో విరాట్ కోహ్లి తొలి రెండు టెస్టులకు దూరమవ్వడంతో భారత జట్టు కూర్పు గురించే అందరి ఆలోచన. స్టార్ క్రికెటర్ కోహ్లి స్థానంలో ఎవరొస్తారనేది అసలు ప్రశ్న. గతంలో మాదిరిగా కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వీ జైశ్వాల్ ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. శుభ్మన్ గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్కు వస్తాడు. అయితే కోహ్లి ప్లేస్లో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్పిన్లో అతడు సమర్థవంతంగా బ్యాటింగ్ చేయగలడు. దీంతో శ్రేయస్ నాలుగో స్థానం దాదావు ఖరారైనట్లే. ఇక కేఎల్ రాహుల్ అయిదో స్థానంలో క్రీజులోకి వస్తాడు. వికెట్ కీపర్గా కేఎస్ భరత్ తుదిజట్టులో దాదావుగా ఉంటాడు. ధ్రువ్ జురెల్ కూడా వికెట్ కీపర్గా అందుబాటులో ఉన్నప్పటికీ భరత్కే అవకాశం దక్కనుంది. ఆరో స్థానంలో భరత్, ఏడు, ఎనిమిది స్థానాల్లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ బరిలోకి దిగనున్నారు.
అయితే మూడో స్పిన్నర్గా జట్టులో చోటు కోసం అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ మధ్య తీవ్ర పోటీ ఉంది. అక్షర్ బ్యాటుతోనూ రాణించే సత్తా ఉండటంతో అతడి వైపు టీమిండియా యాజమాన్యం మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇద్దరు పేసర్లుగా బుమ్రా, సిరాజ్ బరిలోకి దిగనున్నారు. టీమిండియా తుది జట్టు (అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), యశ స్వీ జైశ్వాల్, శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్/ కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్



భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి (దూరం), శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, కేఎస్ భరత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, ఆవేశ్ ఖాన్

# బీసీసీఐ అవార్డులు పూర్తి జాబితా ఇదే

హైదరాబాద్లో బీసీసీఐ అవార్డుల ఫంక్షన్ గ్రాండ్గా జరిగింది. టీమిండియా ప్లేయర్లతో పాటు దేశవాళీ క్రికెటర్లు, బీసీసీఐ పెద్దలు ఈ వేడుకకు వచ్చారు. నాలుగేళ్ల తర్వాత నిర్వహించిన బీసీసీఐ వార్షిక అవార్డుల కార్యక్రమానికి హర్షా భోగ్లే వ్యాఖ్యాతగా వ్యవహరించాడు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా చేతుల మీదుగా పలు ప్లేయర్లు అవార్డును అందుకున్నారు. నమన్ అవార్డ్స్ పేరిట నిర్వహించిన ఈ ఈవెంట్లో 2019-20 క్యాలెండర్ నుంచి బీసీసీఐ అవార్డులను ప్రకటించి సత్కరించింది.

**పాలీ ఉమిగర్ అవార్డు**
శుభ్మన్ గిల్ (2022-23), జస్ప్రీత్ బుమ్రా (2021-22)
రవిచంద్రన్ అశ్విన్ (2020-21), మహ్మద్ షమి (2019-20)

**ఉత్తమ మహిళా క్రికెటర్**
దీప్తి శర్మ (2022-23), స్మృతి మంధాన (2021-22), స్మృతి మంధాన (2020-21), దీప్తి శర్మ (2019-20)

**బెస్ట్ ఇంటర్నేషనల్ అరంగ్రేటం (మెన్)**
యశస్వీ జైస్వాల్ (2022-23), శ్రేయస్ అయ్యర్ (2021-22)
అక్షర్ పటేల్ (2020-21), మయాంక్ అగర్వాల్ (2019-2020), బెస్ట్ ఇంటర్నేషనల్ అరంగ్రేటం (ఉమెన్), అమన్జోత్ కౌర్ (2022-23), సబ్బినేని మేఘన (2021-22)
షెఫాలీ వర్మ (2020- 21), ప్రియా పునియా (2019-20)

**దిలీప్ సర్దేశాయ్ అవార్డు**
రవిచంద్రన్ అశ్విన్ (2022-23)- టెస్టుల్లో అత్యధిక వికెట్లు (భారత్ వర్సెస్ వెస్టిడీస్), యశస్వీ జైశ్వాల్ (2022-23)- టెస్టుల్లో అత్యధిక పరుగులు (భారత్ వర్సెస్ వెస్టిడీస్)

**వన్డేల్లో అత్యధిక వికెట్లు (ఉమెన్)**
దేవికా యాదవ్ (2022-23), రాజేశ్వరి గైక్వాడ్ల (2021-22)
జులన్ గోస్వామి (2020-21), పూనమ్ యాదవ్ (2019-20)

**వన్డేల్లో అత్యధిక పరుగులు (ఉమెన్)**
జెమీమా రోడ్రిగ్స్ (2022-23), హర్మన్ ప్రీత్ కౌర్ (2021-22)
మిథాలీ రాజ్ (2020-21), పూనమ్ రౌత్ (2019-20)

**దేశవాళీ క్రికెట్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన జట్టు**
సౌరాష్ట్ర (2022-23), మధ్యప్రదేశ్ (2021-22)
ముంబయి (2019-20)

**దేశవాళీ క్రికెట్లో బెస్ట్ అంపైర్ అవార్డు**
రోహన్ పండిట్ (2022-23), జయరామన్ మదన్ గోపాల్ (2021-22), వ్రిందా (2020-21), పద్మనాభన్ (2019-20)

# పింక్ చీరలో సొట్ట బుగ్గల సుందరి



తెలుగు సినిమా ఝుమ్మంది నాదం తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ తాప్సి. రాఘవేంద్ర రావు మెచ్చిన ముద్దుగుమ్మ అవ్వడంతో మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా ఇండస్ట్రీలో ఆమెకు మంచి ఆఫర్లు లభించాయి. తెలుగు తో పాటు తమిళ్ లో కూడా ఈ అమ్మడు పలు సినిమాల్లో నటించి మెప్పించింది. సౌత్ లో మంచి సినిమాలు చేసిన ఈ అమ్మడు కమర్షియల్ గా బడా విజయాలను మాత్రం అందుకోలేక పోయింది. దాంతో మెల్ల మెల్లగా బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. అక్కడ ఈ అమ్మడికి కాలం కలిసి వచ్చింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలకు పెట్టింది పేరు.. కేరాఫ్ అడ్రస్ అన్నట్లుగా నిలిచింది. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేస్తూనే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు ఫిల్మ్ ఫేర్ కవర్ పేజీపై నిలిచింది. అందాలకు అడ్డా అయిన ఫిల్మ్ ఫేర్ కవర్ పేజీ పై మరింత అందంగా తాప్సి కనిపిస్తుంది. పింక్ చీర కట్టు లో ఆహా అనిపించేంత అందంగా ఈ అమ్మడు ఆకట్టుకుంది. ఇంత అందం ఈమెకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తూ అందంను పొగడుతూ ఉన్నారు. ఇంత అందంగా ఉన్న తాప్సి ని తెలుగు ప్రేక్షకులు మిస్ అవుతున్నారు. ముందు ముందు అయినా మళ్లీ అవకాశాలు వస్తాయా అనేది చూడాలి.

# థగ్ లైఫ్
## చిత్రీకరణ ప్రారంభం



ఉలగనాయగన్ కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం 1987లో విడుదలైన వారి కల్ట్ యాక్షన్ డ్రామా నాయకుడు తర్వాత మళ్లీ కలిశారు. 36 సంవత్సరాల తర్వాత లెజెండ్స్ ఇద్దరు పాన్ ఇండియా మూవీ థగ్ లైఫ్ కోసం తిరిగి జతకట్టారు. ఇప్పటికే ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. సినిమా షూటింగ్ ప్రారంభమైయింది. సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియోను మేకర్స్ పంచుకున్నారు. ఈ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ లో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, జయంరవి, గౌతం కార్తిక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్, మణిరత్నం కల్ట్ క్లాసిక్ కాంబోలో వస్తున్న చిత్రం కావడం, అలాగే పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ 'విక్రమ్' తర్వాత కమల్ హాసన్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో 'థగ్ లైఫ్' పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు వున్నాయి. కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ అనంత్లు తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఉదయ నిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది.

## డబ్బింగ్ పనుల్లో
# పురుషోత్తముడు

శ్రీశ్రీదేవి ప్రొడక్షన్స్ బేనర్ లో రాజ్ తరుణ్ హీరోగా రామ్ భీమన దర్శకత్వం లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'పురుషోత్తముడు' చిత్రం రాజమండ్ర లో



వేసిన భారి సెట్‌లో టాకీ పూర్తి చేసుకున్న సంధర్భంగా 22న టైటిల్ రివీల్ పోస్టర్ ని విడుదల చేశారు. అయోధ్య రామజన్మభూమి ప్రాణప్రతిష్ట రోజు ఆదే సమయానికి టైటిల్ రివీల్ చేయడం ఆనందంగా ఉందని దర్శకుడు రామ్ భీమన తెలిపారు. నిర్మాతలు డా.రమేశ్ తేజావత్, ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ భారీ బడ్జెట్‌తో రూవుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో భారీ తారాగణం తో పాటు సంగీత దర్శకుడు గోపి సుందర్ స్వరపరచిన పాటలు తెలుగు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయని, చిత్రం గొప్ప విజయం సాధించబోతుందని తెలిపారు. తన కెరీర్‌లో పురుషోత్తముడు గొప్ప చిత్రం అవుతుందని కెమెరామెన్ పి.జి.విందా పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ సినిమా డబ్బింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది.



# అయలాన్ థీమ్ పార్క్ జాలీ రైడ్‌కు వెళ్లినట్టు హాయిగా ఉంటుంది

శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'అయలాన్'. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్. ఆర్. రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె. రాజేష్ నిర్మించగా... ఆస్కార్ పురస్కార గ్రహీత, లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26న గంగ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ద్వారా మహేశ్వర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. సినిమా విడుదల సందర్భంగా తెలుగు మీడియాతో శివకార్తికేయన్ ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు... 'అయలాన్' సినిమాలో ఇద్దరు హీరోలు ఉన్నారు. నేను ఓ హీరో అయితే... మరొక హీరో ఏలియన్. దర్శకుడు రవికుమార్ విజన్. 'అయలాన్' సినిమాలో 4500 వి.ఎఫ్.ఎక్స్ షాట్స్ ఉన్నాయి. రోబో, 2.ఓ సినిమాల్లో కంటే ఎక్కువ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రం ఇది. మా బడ్జెట్ తక్కువ. పరిమిత నిర్మాణ వ్యయంలో గనుక సినిమా తీయగలిగితే మరింత పెద్ద కలలు కనవచ్చు అని అనిపించింది. అందుకే ఎక్కువ రోజులు పట్టిన తప్పకుండా ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నాను. చిన్న చిన్న సందేహాలు అయితే ఉన్నాయి. నేను హాలీవుడ్ సినిమా పేరు చెప్పను కానీ... మేము తీసిన సన్నివేశం ఆ తర్వాత విడుదలైన ఓ సినిమాలో ఉంది. ఫాంటసీ సూపర్ హీరో ఫిలిం కాబట్టి కొన్ని కొన్ని సన్నివేశాలు మనం ముందు తీసినప్పటికీ... తర్వాత విడుదలైన కొన్ని సినిమాల్లో ఉండొచ్చు. అయితే... ఏలియన్ - మనిషి మధ్య సన్నివేశాలు, వాళ్ళిద్దరి ఇంటరాక్షన్, అయలాన్ కోర్ పాయింట్ మీద ఇప్పటివరకు సినిమా రాలేదు. మా స్క్రిప్ట్ ఐడియా ఇప్పటికీ కొత్తగా ఉంది. ఒకవేళ మా దర్శకుడు కనక ఇప్పుడు స్క్రిప్ట్ రాస్తే స్క్రీన్ ప్లే మార్పులు ఏమైనా చేస్తాడేమో. తమిళనాడులో సినిమా చూసిన వాళ్ళు ఎవరు కథపై కంప్లైంట్స్ చేయలేదు. చాలా కొత్తగా ఉందని చెప్పారు. అది మా అదృష్టం. అయలాన్ లో 90 శాతం సన్నివేశాల్లో గ్రాఫిక్స్ ఉన్నాయి. 70 శాతం సినిమాలో ఏలియన్ ఉంది. సో... మెజారిటీ సినిమా అంతా విజువల్స్ ఎఫెక్ట్స్ ఉంటాయి. 'అయలాన్' సినిమాలా ఉండదు... మీరు థీమ్ పార్క్ లోకి వెళ్లినట్టు ఉంటుంది. జాలీ రైడ్ కింద ఉంటుంది. రెండున్నర గంటలు హాయిగా చూసి తరువాత మీ పని మీరు చేసుకోవచ్చు.

# 105 మినిట్స్ ఒక మంచి ఎక్స్‌పిరిమెంటల్ మూవీ



నేను వుట్టింది పెరిగింది అంత హైదరాబాద్ బోడుప్పల్ లో. రియల్ ఎస్టేట్, కన్వెన్షన్ సెంటర్స్ బిజినెస్ లు ఉన్నాయి. సినిమాలంటే నాకు చాలా ప్యాషన్. ఎప్పటికన్నా ఒక సినిమా నిర్మించాలని కల ఉండింది అది సినిమాతో నెరవేరింది. రాజు నాతో 1 ఇయర్ నుంచి ట్రావెల్ చేస్తున్నారు. ఈ కథ విన్నప్పటి నుంచి కథ మీద ఇంట్రెస్ట్ బాగా ఎక్కువైంది. ఫస్ట్ సినిమా చేస్తే ఈ కథతోనే చేయాలనుకున్నాను. ముందు వేరే హీరోయిన్ అనుకున్నాము. తరువాత ఈ కథకి హన్సిక సెట్ అవుతారని అప్రోచ్ అవ్వడం జరిగింది. ఆవిడ కూడా పాజిటివ్ గా రియాక్ట్ అయి ఒప్పుకున్నారు. ఒక కొత్త జోనర్ కొత్త ఎక్స్పరిమెంట్ తో రావాలనుకున్నాం అందుకే 105 మినిట్స్ కథ ని ఎంచుకున్నాం. సింగిల్ ఆర్టిస్ట్ సింగిల్ టేక్ అనే కాన్సెప్ట్ చాలా కొత్తగా అనిపించింది. నార్మల్ గా షూట్ కి 20 డేస్ పడితే ట్రైలర్ దాని ప్రాక్టీస్ చేసుకుని చేయడానికి 45 డేస్ పట్టింది. గ్లామర్ డాల్ కాబట్టే కొత్తగా చూపించాలి అనుకున్నాం హన్సిక గారు కూడా చేస్తాను అని ఒప్పుకోవడం చాలా పాజిటివ్ గా అనిపించింది. సినిమా మొత్తం ఒకటే క్యారెక్టర్ కానీ ఇంకో వాయిస్ వినిపిస్తుంది ఆ వాయిస్ కూడా పాన్ ఇండియా లెవెల్ లో ఉన్న యాక్టర్ హిందీలో మంచి నటుడు. ఆయన వాయిస్ వినిపిస్తూ ఉంటుంది. మైత్రి వాళ్లకి సినిమా ఇచ్చాము వాళ్ళ డిస్ట్రిబ్యూషన్ అండ్ రిలీజ్ గ్రాండ్ గా ప్లాన్ చేశారు. ప్రెసెంట్ వరల్డ్ వైడ్ తెలుగులో రిలీజ్ చేస్తున్నాము మంత్ కి ఒక లాంగ్వేజ్ చొప్పున నెక్స్ట ఫైవ్ మంత్స్ ప్యాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ చేస్తాం.

# సూపర్ హిట్ సినిమాకు కావాల్సిన కంటెంట్ అంబాజీపేట మ్యారేజి బ్యాండులో ఉంది

సుహాస్ హీరోగా నటిస్తున్న సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు. ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 2న థియేటర్స్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇవాళ హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో అంబాజీపేట మ్యారేజి బ్యాండు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దుశ్యంత్ కటికనేని మాట్లాడుతూ - అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమా ట్రైలర్ మీకు బాగా నచ్చిందని మీ హ్యాపీనెస్, రెస్పాన్స్ చూస్తుంటే అర్థమవుతోంది. కొన్ని రియలిస్టిక్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ సినిమాను రూపొందించాం. లవ్ స్టోరీతో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఊరిలో జరిగే కథ కాబట్టి కులాల ప్రస్తావన ఉంటుంది. అయితే ఎవరినీ కించపరిచే అంశాలు మూవీలో ఉండవు. ఫిబ్రవరి 2న థియేటర్స్ లోకి వస్తున్న అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాను మీ చేతుల్లో పెడుతున్నాం అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ - నాకు నిన్న బాబు వుట్టాడు. ఆ హ్యాపీనెస్ లోనే ఉన్నాను. అంబాజీపేట మ్యారేజి బ్యాండు ట్రైలర్ కు మీ రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా



ఉంది. మా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాం. ఇది నా కెరీర్ లో ఎంతో స్పెషల్ మూవీ. కథ విన్నప్పటి నుంచి నాతో పాటు మా టీమ్ అంతా ఈ ప్రాజెక్ట్ కు డెడికేట్ అయ్యాం. రెండు సార్లు గుండు చేయించుకున్నా. బ్యాండ్ కొట్టడం నేర్చుకున్నా. కథ మీద నమ్మకంతోనే అంతగా కనెక్ట్ అయి వర్క్ చేశాం. సినిమా చూస్తున్నప్పుడు మీరు చాలా సందర్భాల్లో మీ లైఫ్ లో జరిగిన సందర్భాలను రిలేట్ చేసుకుంటారు. ఫిబ్రవరి 2న మా సినిమాకు మంచి సక్సెస్ అందిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.

# ప్రతీ టికెట్ మీద రూ.5/- లు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ఇస్తాం..
## రామ్ నిర్మాత దీపికాంజలి



దేశ భక్తిని చాటే చిత్రంగా రామ్ (రామ్ ర్యాపిడ్ యాక్షన్ మిషన్) రాబోతోంది. దీపిక ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై ఓఎస్ఎం విజన్‌తో కలిసి ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమాను రూపొందించారు. మిహిరామ్ వైనతేయ దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఆయనే ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్ కూడా అందించారు. దీపికాంజలి వడ్లమాని నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో సూర్య అయ్యలసోమయాజుల హీరోగా పరిచయం కానున్నారు. ధన్యా బాలకృష్ణ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న విడుదల కాబోతోంది. ఇప్పటికే టీజర్, ట్రైలర్లతో అంచనాలు పెంచేశారు. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవుల్ మీడియా ఫాక్టరీ అధినేత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. మంచి కంటెంట్తో రామ్ చిత్రం రాబోతోంది. ఎన్నో ఆర్థిక కష్టాలను పడి ఈ చిత్రాన్ని నిర్మించారు. నేను కొంత రషెస్ చూశాను. సినిమా బాగా వచ్చింది. మొదటి సినిమానే అయినా సాయి కుమార్ పక్కన సూర్య బాగా నటించారు.


## పోస్ట్ ప్రొడక్షన్ లో
# ముఖ్యగమనిక

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తం శెట్టి హీరోగా నటిస్తోన్న సినిమా 'ముఖ్య గమనిక'. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య హీరోయిన్గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'ఆ కన్ను చూపుల్లోనా..'కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా రిలీజైన ముఖ్య గమనిక టీజర్ యూట్యూబ్లో 12లక్షలకి పైగా వ్యూస్ సాధించింది. దీంతో ప్రేక్షకుల్లో ట్రైలర్పై మరింత ఇంట్రెస్ట్ క్రియేటైంది. ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రాండ్గా ట్రైలర్ని రిలీజ్ చేసి..ఇక ఫిబ్రవరి మూడో వారంలో సినిమాని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు..ఈ సందర్భంగా.. నిర్మాత రాజశేఖర్ మాట్లా డుతూ.. మా బేనర్లో రూపొందుతున్న ఫస్ట్మూవీ 'ముఖ్యగమనిక' ప్రమోషనల్ కంటెంట్కి వస్తోన్న రెస్పాన్స్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాం.



# ఇంట్రెస్టింగ్‌గా అలనాటి రామచంద్రుడు టీజర్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం అలనాటి రామచందడు. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌ని లాంచ్ చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ముఖ్య అతిథిగా హాజరైన టీజర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. మా అమ్మ ఎప్పుడు చెప్పేది.. మనల్ని ఎవరైనా ప్రేమిస్తే.. ఎలాంటి పరిస్థితుల్లో వున్నా, ఎన్ని కారణాలు అడ్డు వచ్చినా.. ఆ ప్రేమని చనిపోయింతవరకూ వదులుకోకూడదు అనే డైలాగ్ మొదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. హీరో, హీరోయిన్ మధ్య ప్రేమకథని చాలా కొత్తగా, మనసుని హత్తుకునేలా చూపించిన సన్నివేశాలు ప్రేక్షకులని కట్టిపడేశాయి. ఆ రాముడు సీత కోసం ఒక్కసారే యుద్ధం చేశారు. కానీ నా సీత కోసం ప్రతిక్షణం నాతో నేనే యుద్ధం చేస్తున్నా కాలిపోతున్న కాగితానికి ఎంత ప్రేమ చూపించినా తిరిగిరాదు అనే డైలాగ్స్ ప్రేమకథని డెప్త్‌ని తెలియజేస్తున్నాయి. కృష్ణ వంశీ టీజర్‌లో అద్భుతమైన పెర్ఫా ర్మెన్స్‌తో ఆకట్టుకున్నాడు. మోక్ష అందం, అభినయంతో అలరించింది. దర్శకుడు ఆకాష్ రెడ్డి హార్ట్ టచ్చింగ్ లవ్ స్టోరీని ప్రజెంట్ చేస్తున్నారని టీజర్ చూస్తే అర్థమౌతుంది.



# హీరో హీరోయిన్ పోస్టర్

టాయ్లెట్: ఏక్ ప్రేమ్ కథ,' 'ప్యాడ్మాన్,' మరియు 'పరి' వంటి విప్లవాత్మక చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాత ప్రేరణా అరోరా, 'మరో వినూత్న కథనం హీరో హీరోయిన్, అంటూ వచ్చారు. తెలుగు-హిందీ భాష లలో విడుదలకానున్న ఈ లవ్ , డ్రామాకు సురేష్ కృష్ణ దర్శకత్వం వహించారు. ఆన్-స్క్రీన్ రొమాన్స్ నిజ జీవిత ప్రేమగా మారే స్క్రిప్ట్ లేని ప్రయాణాన్ని ఈ చిత్రం అన్వేషిస్తుంది. సూపర్ గ్లామరస్ దివ్యా ఖోస్‌లో కుమార్‌తో కూడిన మొదటి పోస్టర్ను విడుదల చేయడం ద్వారా చిత్రం పై పూర్తి ఆసక్తి ప్రేక్షకులలో కలిగింది. ఇటీవల విడుదలైన 'యారియన్2'లో దివ్యా అద్భుతమైన హిట్‌ను అందుకుంది. పోస్టర్‌పై దివ్యా యొక్క అద్భుతమైన లుక్, విజువల్ ట్రీట్‌కు వాగ్దానం చేస్తుంది. దివ్యా ఖోస్లా కుమార్, 'హీరో హీరోయిన్'లో తన పాత్రను గురించి వెల్లడిస్తూ 'హీరో హీరోయిన్' ప్రపంచంలోకి అడుగు పెట్టడం ఒక మంత్రముగ్ధమైన అనుభవం. ఇందులో భాగమైనందుకు థ్రిల్‌గా ఉంది. విజువల్ మరియు ఎమోషనల్‌గా ఉంటుందని హామీ ఇచ్చే ఈ చిత్రంలోని ఆకర్షనీయాంశాలను గురించి ఈ పోస్టర్ వెల్లడిస్తుంది అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.